తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ  శుక్రవారం 12-04-2024  పేజీల్-12

# కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలు లేరు

## మా నాయకుడు రేవంత్ రెడ్డియే
## మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్య



నల్గొండ,ఏప్రిల్11: బీజేపీ కుల, మతాల మధ్య ఘర్షణ పెట్టి లబ్ధి పొందాలని చూస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. దేశ ఐక్యతకు జరగబోయే ఎన్నికలే నిదర్శనమన్నారు. రేవంత్ రెడ్డి 10 ఏళ్ల పాటు సీఎంగా ఉంటారన్నారు. కాంగ్రెస్ 10 ఏళ్లు అధికారంలో ఉంటుందన్నారు. కాంగ్రెస్‌లో ఏకనాథ్ షిండేలు లేరన్నారు. అలాగే తమ పార్టీలో గ్రూపులు లేవని కోమటిరెడ్డి అన్నారు.నల్గొండలో ఈద్గా వద్ద

మిగతా 2లో..



# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సబ్బండవర్గాలకు ప్రాధాన్యం

పూలే జయంతి సందర్భంగా స్మరించుకున్న కేసీఆర్

తెలంగాణభవన్‌లో నివాళి అర్పించిన కేటీఆర్

వర్ణవివక్షత పై పోరాడిన క్రాంతికారుడు పూలే

నివాళి అర్పించిన ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్,ఏప్రిల్11:** మహాత్మా జ్యోతిరావు ఫూలే 198వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను, సమసమాజ కార్యాచరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. పదేండ్ల తమ పాలనలో సబ్బండ వర్గాల కోసం అమలుచేసిన కార్యక్రమాల వల్ల సామాజిక ప్రగతి కార్యాచరణకు దారితీసిందని గుర్తుచేసుకున్నారు. ఒకనాడు అల్ప దృష్టితో, నిర్లక్ష్య ధోరణులతో వెనుకబడిన సమాజంగా తెలంగాణ మారిందని చెప్పారు. ఉద్యమ కాలం నుంచి రగిలిన సబ్బండ వర్గాల చైతన్యం రాష్ట్రం ప్రగతి పథంలో

మిగతా 2లో..

## విధుల్లో ఉన్న కండక్టర్‌పై దాడి

ఇద్దరు వ్యక్తులకు రెండేళ్ల జైలుశిక్ష
కోర్టు తీర్పుపై ఎండి సజ్జన్నార్ హర్షం

గద్వాల,ఏప్రిల్11: గద్వాల జిల్లాలో కండక్టర్ విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దాడికి పాల్పడిన కేసులో ఇద్దరు వ్యక్తులకు స్థానిక కోర్టు రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.500 చొప్పున జరిమానా విధించింది. వివరాల్లోకి వెళితే.. బీ కృష్ణయ్య అనే కండక్టర్ గద్వాల ఆర్టీసీ డిపోలో విధులు నిర్వర్తిస్తున్నారు. 15 మార్చి 2015న అలంపూర్ నుంచి కర్నూల్‌కు వెళ్తున్న బస్సులో డ్యూటీలో ఉన్నారు. అలంపూర్ వద్ద తాగిన మత్తులో చాకలి శ్రీనివాస్, గోపి బస్సు ఎక్కి డోర్ వద్దే నిల్చుని అసభ్యంగా ప్రవర్తించారు. బస్సెక్కే ప్రయాణికులను అసభ్యంగా తాకడం, ఉమ్మివేయడం వంటి వికృత పనులు చేస్తుండడంతో గమనించిన కండక్టర్ ఇద్దరిని మందలించారు. దాంతో కోపోద్రిక్తులైన ఇద్దరు కండక్టర్‌పై దాడికి పాల్పడ్డారు.

మిగతా 2లో..



## తెలంగాణలో కొన్నిచోట్ల ఈదురుగాలులతో వర్షం

హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

హైదరాబాద్,ఏప్రిల్11: ద్రోణికి తోడు తాజాగా ఆగ్నేయ రాజస్థాన్ ప్రాంతంలో కేంద్రీకృతమైన ఆవర్తనం నుండి మధ్య మహారాష్ట్ర,దక్షిణ కొంకణ్ మీదుగా కోస్తా కర్ణాటక ఉత్తర ప్రాంతాల వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి. మీ. ఎత్తులో కొనసాగుతున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో కింది స్థాయి గాలులు దక్షిణ, ఆగ్నేయ దిశల నుండి వీస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో రెండ్రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ. వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. తెలంగాణలోని

మిగతా 2లో..



# ప్రమాదకర పరిస్థితికి మేడిగడ్డ బ్యారేజ్

## రోజురోజుకు కుంగుతున్న బ్యారేజ్ 20వ పిల్లర్

**హైదరాబాద్,ఏప్రిల్11:** మేడిగడ్డ ప్రాజెక్టు రోజురోజుకు కుంగుతూ ఆందోళన కలిగిస్తోంది. బ్యారేజ్ 20వ పిల్లర్ ఇప్పటివరకు 5 అడుగులకుపైగా కుంగిపోయి ప్రమాదకర పరిస్థితిలో ఉంది. పిల్లర్ మధ్యలో పగుళ్లు రోజురోజుకూ విస్తరిస్తున్నాయి. మట్టికట్ట కింద నుంచి వాటర్ లీక్ అవుతోంది. 7వ బ్లాకుపై ఉన్న 11 పిల్లర్లలోనూ సింకింగ్ ప్రభావం కనిపిస్తోంది. గతనెల నుంచి ఇప్పటివరకు 2 ఫీట్లకు పైగా 7వ బ్లాకు సింక్ అయింది. ప్రాజెక్టు ఫౌండేషన్‌లోని రాఫ్ట్ సైతం బ్రేక్ అయినట్టు సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి, పియర్స్ భారీగా దెబ్బతినడానికి నాణ్యత, నిర్వహణ లోపాలతోపాటు అనేక వైఫల్యాలు ఉన్నట్టు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్మెంట్ దర్యాప్తులో వెల్లడైంది. ప్రమాదకర స్థితికి చేరుకుంటున్న మేడిగడ్డ ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టడం అసాధ్యమని నిపుణులు అంటున్నారు. పిల్లర్లు కుంగిన కారణంగా ప్రస్తుతం

మిగతా 2లో..



# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సబ్బండవర్గాలకు ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి..

ముందడుగు వేసిందన్నారు. ఈ మొత్తం క్రమంలో మహాత్మా పూలే స్ఫూర్తి ఇమిడి ఉందన్నారు. తమ పదేండ్ల పాలన కాలంలో అమలైన పథకాల కార్యాచరణ బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని ద్విగుణీకృతం చేసిందని తెలిపారు. అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపిందన్నారు. అదే స్ఫూర్తి, కార్యాచరణ కొనసాగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో బహుజనులు సమానత్వం సాధించేలా కృషి చేయడమే పూలేకు ఘన నివాళి అన్నారు. కాలంతో సంబంధం లేకుండా చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పూలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కులవివక్ష, అసమానతలపై ఆనాడే పూలే పోరాడారని చెప్పారు. విద్యతోనే సమానత్వం వస్తుందని, సావిత్రిబాయితో కలిసి అందరికి విద్య అందించేందుకు కృషి చేశారని తెలిపారు. తెలంగాణలో భవన్‌లో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మధుసూదన్ చారి, కర్నెప్రభాకర్, పొన్నాల లక్ష్మయ్యతో కలిసి పూలేకు కేటీఆర్ నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పూలే ఆశయాలను ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. వెయ్యికి పైగా గురుకులాలు ఏర్పాటుచేసి నాణ్యమైన విద్య అందించామన్నారు. గురుకులాల్లో ఒక్కో విద్యార్థిపై రూ.లక్ష 25 వేలు ఖర్చుచేశామని తెలిపారు. జ్యోతిబా పూలే స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం కొనసాగిందని చెప్పారు. ప్రతి పాఠశాలను ఇంటర్మీడియట్ కాలేజీకి అప్‌గ్రేట్ చేశామని, బీసీ విద్యార్థుల కోసం 33 డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్నారు. విదేశాల్లో చదువుకునే వారికి రూ.20 లక్షల చొప్పున స్కాలర్‌షిప్ ఇచ్చామన్నారు. ఈ విషయంలో దళిత, గిరిజన, బహుజన, అగ్రవర్ణ పేదలనే వివక్ష చూడలేదని చెప్పారు. టాటాలు, బిర్లాలు మాత్రమే ముఖ్యంకాదని, తాతలనాటి కులవృత్తులు కూడా అంతే ముఖ్యమని ఆచరణాత్మకంగా వాటికి ఒక్క రూపును, గౌరవాన్ని అందించామన్నారు. దేశమంతా స్కిల్ డెవలప్మెంట్ గురించి మాట్లాడుతున్నప్పుడు.. శతాబ్దాలుగా అందుబాటులో ఉన్న బహుజన వర్గాల నైపుణ్యం గురించి మాట్లాడిన వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గుర్తుచేశారు. అగ్గిపె÷-టటెలో పట్టిన చీర నేసే నేతన్న నైపుణ్యాన్ని తిరిగి గుర్తించామన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఉన్న అద్భుతమైన నైపుణ్యాన్ని కాపాడి వాటికి భద్రత ఇచ్చి వారికోసం అనేక కార్యక్రమాలను చేపట్టామని వెల్లడించారు. యాదవులు, ముదిరాజులు తమ వృత్తి నైపుణ్యం ద్వారా దేశంలోనే రాష్ట్రాన్ని తమ రంగాల్లో అగ్రగామిగా నిలిపారని చెప్పారు. అదేవిధంగా ఒకప్పుడు ఊపిరి తీసుకునే నేతన్నలను ఈరోజు ఊపిరి పీల్చుకునే విధంగా తయారు చేశామన్నారు. కేసీఆర్ పథకాలతో నేత కార్మికులు నిలబడ్డారని, గీత కార్మికులకు సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేశారని తెలిపారు. ఎంబీసీల కోసం వెయ్యి కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. దళితబంధు, బీసీ బంధు, రైతుబంధు లాంటి పథకాలు ఆయా వర్గాల దశ మార్చాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా బడుగు బలహీన వర్గాలకు సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. అదేవిధంగా పార్లమెంట్ జనరల్ సీట్లలో సగం బీసీలకే ఇచ్చారని తెలిపారు. తద్వారా బీసీల పట్ల తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని చెప్పారు. కేవలం అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసమే కాకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయ అవకాశాల కోసం కూడా పాటుపడుతున్న పార్టీ తమదని చెప్పారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల ముందు బీసీలను ఓటు బ్యాంకుగా చూసి, వారి నుంచి ఓట్లు దండుకునేందుకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మ పూలే పేరుతో రూ.20 వేల కోట్లతో బీసీ సబ్ ఎ÷-లాన్ పెడతామన్నారని, అయితే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో ఒక్క రూపాయి కేటాయించలేదని చెప్పారు. రానున్న బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఓబీసీలకు ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని చెప్పారని, ఆ మాటను నిలుపుకోవాలన్నారు. బీసీలకు అంతర్జాతీయ స్థాయి గురుకులాలు పెడతామన్నారని, మండలానికి ఒకటి చొప్పున వెంటనే ప్రారంభించాలన్నారు. రాబోయే మూడేండ్లలో ద్విశతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మహాత్మ జ్యోతిబాపూలే సమున్నత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అసెంబ్లీలో జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తమ నాయకురాలు కవిత డిమాండ్ చేశారని గుర్తుచేశారు. బీసీల విషయంలో కేవలం మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన హామీలని ఆచరణలో పెట్టాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. బడుగు, బలహీన వర్గాల బాగుకోసం మహాత్మా జ్యోతిబా పూలే చేపట్టిన కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సామాజిక దార్శనికుడిగా, సంఘ సంస్కర్తగా, వర్ణవివక్షతపై పోరాడిన క్రాంతికారుడు పూలే అని చెప్పారు. ఆయన ఆశయాల సాధన, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందన్నారు. పూలే 198వ జయంతి సందర్భంగా సిద్దిపేటలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి హరీశ్ రావు పుష్పాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, పూలే, బాబు జగ్జీవన్‌రాం కలలుగన్న పాలనను తాము నిజం చేశామన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో సామాజిక సమానత్వ దిశగా కృషి చేశామని తెలిపారు. వెనుకబడిన వర్గాల విద్యాభివృద్ధికి పూలే గురుకుల విద్యా సంస్థలను ఏర్పాటుచేశామన్నారు. పూలే బీసీ విదేశీ విద్యానిధి పథకం కింద ఒక్కొక్కరికి రూ.20 లక్షలు ఆర్థికసాయం అందించామని చెప్పారు. బహుజనుల కోసం ఆత్మగౌరవ భవనాలు, బీసీల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశామని గుర్తుచేశారు. వృత్తుల వారీగా ప్రోత్సాహకాలు అందించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశామని వెల్లడించారు. బడుగు, బలహీనవర్గాల సమగ్రాభివృద్ధికి కృషి చేశామన్నారు.

## విధుల్లో ఉన్న కండక్టర్‌పై దాడి

మొదటిపేజీ తరువాయి..

తిరుగు ప్రయాణంలోనూ మళ్లీ అదే బస్సెక్కి కండక్టర్ విధులకు ఆటంకం కలిగించడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో గద్వాల కోర్టు తీర్పును వెలువరించింది. ఇద్దరిని దోషులుగా తేల్చింది. ఇద్దరికి రెండేళ్ల జైలుశిక్షతో పాటు రూ.500 జరిమానా విధించింది. ఈ ఘటనపై ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పందించారు. ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే సహించమని స్పష్టం చేశారు. దౌర్జన్యాలకు దిగితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్, ఆర్టీసీ అధికారులకు యాజమాన్యం తరపున అభినందనలు తెలిపారు.

## బిఆర్ఎస్ ప్రచార రథాలకు శ్రీకారం

సంగారెడ్డి,ఏప్రిల్11: మెదక్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ప్రచార రథాలను ఎమ్మెల్యే ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సంగారెడ్డి నియోజకవర్గం నుంచి వెంకట్రామిరెడ్డికి భారీ మెజార్టీ ఇస్తామని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే గెలిపిస్తాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుందన్నారు. పాలన అనుభవం ఉన్న వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాణిక్యం, మామిళ్ల రాజేందర్, బుచ్చిరెడ్డి, నరహరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలు లేరు

మొదటిపేజీ తరువాయి..

సీనియర్ నేత జానారెడ్డితో కలిసి ముస్లింలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సీఎం పదవిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అందరం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామని తెలిపారు. ఏకనాథ్ షిండేను సృష్టించేదే బీజేపీ అని కోమటిరెడ్డి అన్నారు. మంత్రి హరీష్ రావు, మహేశ్వర్ రెడ్డిలు నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుందన్నారు. పనికి రాని మాటలు, చిట్‌చాట్‌లు బంద్ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలుచుకుంటుందన్నారు. బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు గెలుచుకుంటే తాను దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. మా పార్టీ అంతర్గత విషయాల్లో మహేశ్వర్ రెడ్డి జోక్యం చేసుకోవద్దని కోమటిరెడ్డి వెంకటరెడ్డి హితవు పలికారు.

## తెలంగాణలో కొన్నిచోట్ల ఈదురుగాలులతో వర్షం

మొదటిపేజీ తరువాయి..

ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రదేశాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన గాలులు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 37 డిగ్రీలు, 25 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో నైరుతి దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 35.8 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 24.9 డిగ్రీలుగా నమోదైంది. 69 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణలో ఆగ్నేయ దిశగా గాలులు వీస్తున్నాయి. ఈ ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్ర, యానం ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు, ఈదురుగాలులు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. వేడి తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాంధ్రలో వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది. రాయలసీమలోనూ వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది.

# ప్రమాదకర పరిస్థితికి మేడిగడ్డ బ్యారేజ్

మొదటిపేజీ తరువాయి..

నిరుపయోగంగా మారింది. నీటిని నిల్వ చేస్తే బ్యారేజ్ సామర్థ్యం దెబ్బ తింటుందని నిపుణుల బృందం హెచ్చరించడంతో కొద్దినెలల క్రితం నీటిని కిందకు వదిలేశారు.కుంగిన పిల్లర్లకు మరమ్మతులు చేయడం కన్నా కూల్చడమే బెటర్ అని నిపుణులు సూచించారు. డైమండ్ కటింగ్ పద్ధతిలో కూల్చడానికి రెండు, మూడు నెలలు పట్టవచ్చని అంటున్నారు. ముంబై నుంచి డైమండ్ కటింగ్ మెషీన్లు తెప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మ-రోవైపు బ్యారేజ్ ఫౌండేషన్‌పై డ్రిల్లు చేసి నివేదికివ్వాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆదేశాలు ఇచ్చింది. మేడిగడ్డ బ్యారేజీని మొత్తం నీటి నిల్వ 16.17 టీఎంసీలు. మేడిగడ్డ ప్రాజెక్టు ఏనిమిది బ్లాకులలో 85 గేట్లను అమర్చడానికి 3వేల 625 కోట్లు వ్యయం చేశారు. బ్యారేజ్ ప్రారంభం అయిన నాలుగున్నర సంవత్సరాలకే పనికిరాకుండా పోయింది. గత ఏడాది అక్టోబర్‌లో 7వ బ్లాకులోని మూడు పిల్లర్లు కుంగిపోయాయి. అంతకుముందు 20వ పిల్లర్ 5 ఫీట్లకు పైగా లోతుకు కుంగిపోయి పెద్దపెద్ద క్రాకులు వచ్చిన సంగతి తెలిసిందే. ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ నివేదిక కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోంది. నివేదిక వచ్చాక తదుపరి చర్యలు చేపట్టవచ్చని అంటున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు పరిస్థితిని అంచనా వేసేందుకు పోటాపోటీ పర్యటనలు చేసిన అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నాయి.

## యువతకు కొప్పుల ప్రస్థానం స్ఫూర్తిదాయకం

హైదరాబాద్,ఏప్రిల్11: గొప్ప నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించే యువతకు కొప్పుల ఈశ్వర్ ప్రస్థానం కచ్చితంగా స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి మాజీ మంత్రి, సీనియర్ నాయకులు కొప్పుల ఈశ్వర్‌పై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సింగరేణి కార్మికునిగా జీవితాన్ని ప్రారంభించిన ఆయన.. రాష్ట్ర మంత్రి దాకా ఒక్కో మెట్టు ఎదిగిన తీరును రాజకీయాల్లో ఎదగాలనుకుంటున్న యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. 80వ దశకం చివరలో సాధారణ సింగరేణి కార్మికుడిగా వృత్తి జీవితాన్ని ప్రారంభించిన ఆయన%%% క్రమంగా కార్మిక సంఘ నాయకుడిగా ఎదిగారన్నారు.సింగరేణి కార్మికుల సమస్యల పోరాటంలో చురుకైన పాత్ర పోషించారని.. కార్మిక నాయకుడిగా ఎన్నో ఉద్యమాలు చేశారని.. సింగరేణి కార్మికులకు ఆయన ఎనలేని మేలు చేశారని కేటీఆర్ తెలిపారు. ఆ తర్వాత 90వ దశకం చివరలో ప్రజా జీవితంలో చేరారని.. ప్రజలకు మరింత సేవ చేయాలన్న ఉద్దేశంతో 2001 లో టీఆర్ఎస్ పార్టీలోకి వచ్చారని చెప్పారు. 2004 లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారని.. 20 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో చీఫ్ విప్‌గా, కేబినెట్ మంత్రిగా బాధ్యతలు చేపట్టి సమర్థవంతంగా పనిచేశారన్నారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో పెద్దపల్లి స్థానం నుంచి ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ నుంచి ఆయన పోటీలో ఉన్నారని.. రాజకీయాల్లో అపారమైన అనుభవం, నిబద్ధత కలిగిన నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని కేటీఆర్ వెల్లడించారు. ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన కొప్పుల ఈశ్వర్‌ను మించిన నాయకుడు మరొకరు లేరన్నారు. పెద్దపల్లి ప్రజలు ఆయనను ఎంపీగా ఆశీర్వదించి గెలిపిస్తారని ఆశిస్తున్నానని కేటీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా రంజాన్

జగదేవపూర్, ఏప్రిల్11(ప్రజాజ్యోతి):
రంజాన్ పర్వదినం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో రంజాన్ పండుగ ఘనంగా నిర్వహించారు. ఉదయ-ంమే కొత్త బట్టలు ధరించి మసీదు లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అలాయి బలాయి తీసుకుని రంజాన్ శు



భాకాంక్షలు చెప్పుకున్నారు. తిగుల్ గ్రామంలో మాజీ సర్పంచ్ భానుప్రకాష్ రావు ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి గజమాలతో ఘన సన్మానం

చేర్యాల ప్రజాజ్యోతి :
చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన కొమ్ము రవి కాంగ్రెస్ పార్టీ చేర్యాల మండల అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా బుధవారం సాయంత్రం ఆకునూరు గ్రామంలోని



కొమ్ము రవి స్వగృహంలో ఆకునూర్ గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఎండీ. హైమద్ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హైమద్ మాట్లాడుతూ.. ఆకునూరు గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన కొమ్ము రవి నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అంచలంచలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రెండోసారి అవకాశం దక్కడం సంతోషకరమన్నారు. ఆయన ఎన్నికకు కృషి చేసిన జనగామ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కొమ్ము రవికి ఆకునూర్ కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చెవిటి లింగం, మ-ంస్యాల తార-యాదగిరి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, మెంటే ఉపేందర్, నీలం సన్ని, ఘనపురం వెంకటేష్, రాజు, శ్రీనివాస్, కృష్ణ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## దండుగుల లారెన్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

హుస్నాబాద్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):
బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు దండుగుల రాజ్యలక్ష్మి కుమారుడు లారెన్ ఇటీవల నేషనల్ లెవల్ కబడ్డి పోటీలలో ఆడుతూ ప్రమాదవశాత్తూ గాయపడి కాలు ఫ్రాక్చర్ కావడంతో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ గురువారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ఎలాంటి టెన్షన్ పెట్టుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, నాయకులు చిట్టి గోపాల్ రెడ్డి, ఎడబోయిన తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# వర్గ పోరుతో బగ్గుమన్న హుస్నాబాద్ బిజెపి..!

## బిజెపి నాయకుల మధ్య విభేదాలు.. ముకుమ్మడి రాజీనామాలు

## బుజ్జగిస్తున్న కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్

**హుస్నాబాద్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):**
వర్గ పోరుతో హుస్నాబాద్ బిజెపి ఒక్కసారిగా బగ్గుమంది. బిజెపి నాయకుల మధ్య విభేదాలతో పలువురు పట్టణ నాయకులు బిజెపికి రాజీనామా చేసినట్లు సమాచారం. బిజెపి పట్టణ శాఖ నూతన కార్యవర్గం ఇటీవల ఎన్నుకోగా పదవుల పంపకాలలో గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇటీవలే బిజెపి పార్టీలోకి వచ్చిన నాయకుడి వర్గానికి ఏకపక్షంగా పదవులు కట్టబెట్టడంపై పలువురు బిజెపి నాయకులు అభ్యంతర వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. అనేక సంవత్సరాల నుండి బిజెపిలో ఉంటున్న పలువురు సీనియర్ నాయకులకు మొండి చేయి చూపించడం వర్గ పోరుకు కారణం అయినట్లు సమాచారం. పట్టణ బిజెపి నాయకులలో కొందరు ఒంటెద్దు పోకడ నిర్ణయాలు తీసుకోవడం.. విభేదాల విషయంపై పలుమార్లు బిజెపి జిల్లా రాష్ట్రస్థాయిలో దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదని తద్వారా రాజీనామాల మార్గం ఎన్నుకున్నట్లు సమాచారం. రాజీనామా చేసిన నాయకులను ఉమ్మడి కరీంనగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ జిల్లా కేంద్రంలో పిలిపించుకొని బుజ్జగిస్తున్నట్లు విశ్వసనీయమైన సమాచారం. రాజీనామా చేసిన వారిలో పట్టణ బిజెపి అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఆషాడపు శ్రీనివాస్, అబిడి లింగారెడ్డి, పట్టణ యువమోర్చా ఉపాధ్యక్షుడు బొప్పిశెట్టి సాయి, పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షుడు బొడిగె వెంకటేష్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు ఎదులాపురం నవీన్, పట్టణ ప్రధాన కార్యదర్శి బొప్పిశెట్టి భీమేశ్వర్ లు ఉన్నట్లు పట్టణ బిజెపి శ్రేణుల మనోగతంగా తెలుస్తుంది.

# యువప్రతిభ యూత్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

## యువ ప్రతిభ యూత్ అధ్యక్షులు సుధగోని శ్రీనివాస్

హుస్నాబాద్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):
సమాజం లోని కులపరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారబోసిన మహాత్ముడు వారు బతికున్నంత కాలం అసమానతలపై పోరాడిన ఆదర్శమూర్తులు సావిత్రి భాయ్ పూలె, జ్యోతిభాపులే అని యువ ప్రతిభ యూత్ అధ్యక్షులు సుధ గోని శ్రీనివాస్ అన్నారు. గురువారం మహాత్మ జ్యోతిభాపులే 198 వ జయంతి సందర్భంగా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో యువప్రతిభ యూత్ అధ్యక్షులు సుధగోని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పూలమాలలు వేసి ఆ మహనీయుడిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఅణగారిన వర్గాల అభ్యున్నతే అతడి లక్ష్యం, విద్యాభివృద్ధి కోసం పాటుపడిన సంఘ సంస్కర్త, నవ సమాజ స్థాపన లో బావి తరాలకు స్ఫూర్తి ప్రధాత అన్నారు. ఉల్లంపల్లి గ్రామం చాలా చిన్న గ్రామం అయినప్పటికీ ఇక్కడ మహనీయులు పూలె దంపతుల నిలువెత్తు విగ్రహాలు గొప్పగా ఉండటం ఈ గ్రామ సామాజిక అభివృద్ధి వైపు పయనిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది అని కొనియాడారు. పూలె దంపతులు స్త్రీ ల విద్య కోసమై వాళ్ళ జీవితాలనే త్యాగం చేసారన్నారు. అలాంటి విగ్రహంలు ఈ చిన్న మారుమూల ఉల్లంపల్లి గ్రామము లో ఏర్పాటు చేయడంతో వాళ్ళ త్యాగాల కృషిని అర్థం చేసుకొని ఒక్కరి జీవితంలో వెలుగు నింపిన ఈ విగ్రహాలు నెలకొల్పిన వారి ఆకాంక్ష నెరవేరినట్లే అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా చిగురుమామిడి మండలం ఎంపీపీ కొత్త వినిత, జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్, చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, టీపీసీసీ మెంబర్ కేడం లింగమూర్తి, మండల పార్టీ ప్రెసిడెంట్ బంక చందు, వీరన్న యాదవ్, గీత పారిశ్రామిక సహకార సంఘం (సొసైటీ) అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్, డైరెక్టర్ పెరుమాండ్ల నర్సాగౌడ్, గంప శ్రీనివాస్, పచ్చిమట్ల రవీందర్, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, దాసరి ప్రవీణ్ కుమార్ నేత, కానవేని శివకుమార్, కొలిపాక పవన్, సుధగోని దినేష్, గడ్డం రమేష్,



నాంపల్లి తిరుపతి, చీమూర్తి సంపత్, కొత్త మధు, బల్లు లక్ష్మణ్, బైరి జగదీశ్, అలువల శంకర్, కొత్త తిరుపతి, చీమూర్తి తిరుపతి, బండారి సాగర్, బుర్ర శ్రీలత, ఎనగందుల సాధిక, కోల హరిణి, నర్సింగోజు పద్మ, కొతపల్లి సుజాత, చీమూర్తి విజయలక్ష్మి, కొత్తపల్లి సుజాత, కొత్తపల్లి సంపత్, సుధగోని రామస్వామి, కానవేని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలె ఆశయాలను కొనసాగిద్దాం

## జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్

**హుస్నాబాద్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):**
భారతదేశంలో నిన్న వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని త్యాగం చేసిన ఆత్మ



జ్యోతిబాపూలే ఆశయాలను సాగిద్దామని జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో మనువాద సిద్ధాంతం అంటరానితనాన్ని పెంపొందించింది అని అన్నారు. ప్రజలలో సామాజిక అసమానతలకు బ్రాహ్మణీయ భావజాలమే ప్రధాన కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశంలో మోడీ రూపంలో పెను ప్రమాదం పొంచి ఉందని అన్నారు. దేవుడి ముసుగులో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర పన్నుతోందని అన్నారు. ఈ దేశంలో మరొకసారి మోడీ ప్రధాని అయితే లౌకికవాదం, ప్రజాస్వామ్యం మంటగలిసి పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, పచ్చిమట్ల రవీందర్ గౌడ్, ముక్కెర సంపత్ కుమార్, కౌన్సిలర్లు వల్లపు రాజు, బూక్య సరోజన, బంక చందు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, ఎగ్గోజు సుదర్శన చారి, కైలు నాయక్, కిష్టస్వామి, వెన్నరాజు, కొయ్యడ కొమురయ్య, పెరుమాండ్ల నర్సా గౌడ్, సావుల కోటేశ్వరరావు, మార్క అనిల్ గౌడ్, బూట్ల రాజ మల్లయ్య, గంపల శ్రీనివాస్, దుబ్బాల శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్, హరిబాబు, బిక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చదువు ద్వారా సామాజిక అసమానతలు తొలగించిన గొప్ప వ్యక్తి మహాత్మా జోతి రావు పూలే

కోహెడ, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి)
చదువు ద్వారా సామజిక అసమానతలు తొలగించిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతి రావు పూలే అని అడ్వకేట్ జేరిపోతుల కిరణ్ కుమార్ అన్నారు.కోహెడ మండలం చెంచల్ చెరువు పల్లి గ్రామం లో మహాత్మా జ్యోతి రావు పూలే 198 జయంతి వేడుకలను గ్రామస్తులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. అంటరానితనం, బాల్య వివాహాల కు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు. పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో మంద సురేష్ గౌడ్,తిమ్మాపురం సంపత్ రావు,పిడిశెట్టి కుమారస్వామి జేరిపోతుల మల్లేష్, ఎల్లబోయిన మల్లేశం, ఆవుల చిన్న మహేందర్,గౌరబోయిన సంపత్, ముడికె శ్రీనివాస్, బట్టు ముకుంద రెడ్డి,రమేష్,జేరిపోతుల రమాకాంత్, క్రాంతి. గుండెల్లి ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.



# పురపాలక సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్

హుస్నాబాద్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి): పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్ ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో అసమనతలు తొలగించి బడుగు



బలహీన వర్గాలకు మహిళలకు అందరికీ విద్య అందాలని అందరూ చదువుకోవాలి అందరూ ఎదగాలని సమసమాజ స్థాపన కోసం తన జీవితాన్ని నిరాంతరం ప్రజల కోసం వేచిస్తూ త్యాగం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను మనమందరం కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళిని దేవి, బొజు రమా దేవి, పెరుక భాగ్య రెడ్డి, దొడ్డి శ్రీనివాస్, బొల్లి కల్పన, వాల సుప్రజా నవీన్ రావు, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ వార్ రూమ్ కో ఆర్డినేటర్ గా రాహుల్ రెడ్డి

జగదేవపూర్, ఏప్రిల్11(ప్రజాజ్యోతి): పీసీసీ వార్ రూమ్ కో ఆర్డినేటర్ గా కొత్త రాహుల్ రెడ్డి నియమితులయ్యారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్



అదిష్టానం పలు రాష్ట్రాలకు ఏఐసీసీ వార్ రూమ్ కో ఆర్డినేటర్లను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రానికి సిద్దిపేట జిల్లా జగదేవపూర్ కు చెందిన కొత్త రాహుల్ రెడ్డిని నియమించింది. జాతీయస్థాయిలో వార్ రూమ్ కో ఆర్డినేటర్ హెడ్ గా సుమేధ్ గైక్వాడ్ వ్యవహరిస్తారు. 2024 ఎన్నికలు ముగిసే వరకు రాహుల్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తారని కాంగ్రెస్ ప్రొఫెషనల్ వింగ్ చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి తెలిపారు. ఈ సందర్భంగా రాహుల్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పీసీసీ వారు రూమ్ కో ఆర్డినేటర్ గా ప్రకటించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీకి, సీఎం రేవంత్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**చేర్యాల ప్రజాజ్యోతి :** మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా చేర్యాల అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ సంక్షేమ సంఘం అంబేద్కర్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో ఆ మహానుభావుడికి ఘన నివాళి అర్పించారు.సందర్భంగా ఎమ్మార్పీఎస్పీఎస్ జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు ఆధునిక భారతదేశ మొట్టమొదటి సంఘసంస్కర్తలని పేర్కొన్నారు. మనువాద భావజాలం ఈ దేశపు 90% మూలవాసులను బానిసలుగా చేసిన విధానాన్ని మహాత్మ జ్యోతిరావు పూలే గారు తూర్పారాబట్టారని తెలిపారు. మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు గారు చేసిన పోరాట విధానాన్ని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్త్రాల నాగేశ్వరరావు,జి. బాబు మల్లిగాడు శ్రీనివాస్.మల్లిగారి బాబు.లింగం, రామగళ్ళ నాగరాజు భూమిగారి దామోదర్ , నవ జీవన్. కర్రొల విజయ్.నరేష్ ఎర్రోళ్ల రమేష్ , చంచు యాదగిరి పాల్గొన్నారు.

# మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**దౌల్తాబాద్ /రాయపోల్. ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**

దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో మెడిసిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు





కంటి పరీక్షలతో పాటు,చెవి,ముక్కు,గొంతు,వరిబీజము, బీజకుట్టు,గడ్డలు,కనతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమములో గ్రామ సెక్రటరీ సతీష్, కారోబార్ జీవన్,ప్రజలు పాల్గొనడము జరిగింది. ఈ వైద్య శిబిరంలో 132మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగినది,ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 46 మందిని రిఫర్ రాయడం జరిగింది.వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిభిర కార్యక్రమంలో డాక్టర్లు జాహ్నవి, కీర్తి సుహాని ,శ్రీయ ,సాధిర్ మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున,సురేష్ , శివాని ,లు పాల్గొనడం జరిగింది.

# కడ్పల్ లో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు :జడ్పీటీసీ రాఘవ్ రెడ్డి

**సిర్గాపూర్ ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలో గురువారం ఘనంగా ఇదుల్ ఫితర్ (రంజాన్)వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముస్లిం సోదరులు ఉదయాన్నే ఇద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారు ఒకరినొకరు అలై బలై చేసుకొని శుభాకాంక్షలు తెలుపుతున్నారు. విలేకర్లకు, మీడియా మిత్రులకు,ముస్లిం సోదరులకు జడ్పిటిసి రాఘవరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ముస్లిం సోదరులతో కలిసి జడ్పీటీసీ రాఘవ్ రెడ్డి రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులు అంతా సంతోషంగా పండుగ జరుపుకుని హిందూ ముస్లిం భేదాలు లేకుండా కలిసి పండుగ జరుపుకునే పండుగ రంజాన్ పండుగా అన్నారు. అలాగే వారు మాట్లాడుతూ...నెల మాసం ఉపవాసమ్ ఉండి అల్లాను స్మరిస్తూ ఇఫ్తార్ లో ఉంటూ జరుపుకునే పండుగ రంజాన్ పండుగ అన్నారు. సిర్గాపూర్ మండల పరిధిలోని ముస్లిం విలేకర్లు, మీడియా మిత్రులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మల్లగారి భూమ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిద్దాం

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ కోరారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పీడీఎస్.యు,పివైఎల్ సంఘాల ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్రం రాకమునుపే మహారాష్ట్రలో బ్రాహ్మణ మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పూలే కృషి చేశారని కొనియాడారు. నిమ్న వర్గాలకి చదువు నేర్పేందుకు స్వయంగా పాఠశాల ఏర్పాటు చేసే విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దారని అన్నారు.పూలే తన భార్య అయిన సావిత్రిబాయికి చదువు నేర్పి దళిత మహిళలకు పాఠశాలలను ఏర్పాటు చేసి దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయరాలిని అందించిన గొప్పవాడని కీర్తించారు. న్యాయవాదులు కొంపెల్లి విజయ్ కుమార్,యుగంధర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న కుల అంతరాలకు వ్యతిరేకంగా సత్యశోధకు సమాజాన్ని ఏర్పాటు చేసి జీవితాంతం కుల మతాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు కె.ఎస్.అనిల్, పిడీఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.విద్యానాథ్,పట్టణ అధ్యక్షుడు ప్రణయ్ కుమార్,పట్టణ నాయకులు వెంకటేష్,న్యాయవాది ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో యువ గీత కార్మికుడు ఆత్మహత్య

**నంగునూరు ప్రజాజ్యోతి :** అప్పుల బాధతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన నంగునూరు మండలం ముంద్రాయి గ్రామంలో మంగళవారం జరిగింది. రాజగోపాల్ పేట ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముంద్రాయి గ్రామానికి చెందిన సాదుపల్లి జగదీష్ (జగన్ ) (30) వృత్తి గీత కార్మికుడు తన ఇంటి పోషణ కొరకు నాలుగు లక్షల వరకు అప్పు చేసాడు. దీంతో అప్పుల బాధ తళలేక మంగళవారం అర్ధరాత్రి గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. రెండు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు. తల్లి పుష్ప ఫిర్యాదుతో కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు



# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**-రంజాన్ శుభ కాంక్షలు తెలిపిన ఐఎన్ టియుసి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మమ్మద్ ఖదీర్ అహ్మద్**

**జహీరాబాద్, ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ కేంద్రంలో భారత్ నగర్ కాలనీ( తమ్మడ్ పల్లి ) ఆధ్వర్యంలో గురువారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం లకు శుభ కాంక్షలు తెలిపిన ఐఎన్ టియుసి కార్మిక





సంఘం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఖదీర్ అహ్మద్. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామ రస్యానికి, సుహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వా నికి ప్రతీక అని పేర్కొన్నారు. అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ముగింపు వేడుక అని మహమ్మద్ ఖదీర్ అహ్మద్ అన్నారు. క్రమ శిక్షణతో ఉండటం, ఐకమత్యంతో మెలగటం, పేదలకు తోడ్పడటం ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని, మనిషిలోని చెడు భావనలను, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈశ్వర్ రెడ్డి, మహమ్మద్ జాంగిర్, మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ మైనుద్దీన్, తేజ, ముహమ్మద్ జకి, మహమ్మద్ ఆసిఫ్, ఖదీర్, మరియు ముస్లిం సోదరులు, మస్జిద్ సాహెబ్లు, గ్రామ పెద్దలు, బల్లు దాదా, దత్తు మహారాజ్, ఈదిగాలో ప్రార్ధన అనంతరం సురుకర్మ స్వీకరించి విందులో తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి బిజెపి నాయకులు

**తొగుట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి ):**
మెదక్ పట్టణ కేంద్రంలోని చిల్డ్రన్స్ పార్కులో నిర్వహించినటువంటి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి బయలుదేరిన తొగుట మండల బిజెపి నాయకులు.కార్యక్రమంలో భాగంగా బిజెపి సీనియర్ నాయకులు చందాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు మాట్లాడుతూ రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ గడ్డపైన కాషాయ జెండా నెరవేయడమే లక్ష్యంగా తాము పని చేస్తామని తెలియజేయడం జరిగింది అదేవిధంగా బిఆర్ఎస్



మరియు కాంగ్రెస్ పార్టీల డిపాజిట్లు గల్లంతవడమే కాయం అని ఆయన అన్నారు. మరియు దొరల పాలన పోయి ప్రజలను దోచుకునే పాలన వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోకి వచ్చి 100 రోజులు పూర్తికావచ్చిన ఇప్పటివరకు తాము ఇచ్చిన 6 గ్యారంటీలను పూర్తి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. కావున మెదక్ ప్రజలు ఈ ఇరు పార్టీలకు చెంపపెట్టుగా రఘునందన్ రావు ని భారీ మెజార్టీతో గెలిపించి మోడీ కి మెదక్ పార్లమెంటు నియోజకవర్గం బహుమతిగా ఇవ్వదలుచుకున్నారని అన్నారు కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు లచ్చోళ్ళ గణేష్, గొల్ల స్వామి యాదవ్, మాదారం ప్రవీణ్ నాయకులు పోతరాజు శంకర్, షేర్ పల్లి పర్శరాములు , దొమ్మాట ఎల్లయ్య, మాదారం రవి, మరుపల్లి రాజు గౌడ్ పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తాం

**చేర్యాల ప్రజాజ్యోతి :**
దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసేది కేవలం ఏఐకెఎస్ మాత్రమేనని రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు నక్కల యాదవ రేడ్డి అన్నారు. గురువారం చేర్యాల రైతు సంఘం ఆఫీస్ వద్ద అఖిలభారత కిసాన్ సభ (ఏ ఐ కె ఎస్ ) దినోత్సవం సందర్భంగా రైతు సంఘం జెండా ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, 1936 ఏప్రిల్ 11 న వలస పాలన కు , భూస్వామ్య పీడనకు, కంపెనీ వ్యవసాయ కు వడ్డీ వ్యాపారుల దోపిడీ కి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా




పెల్లుబికిన రైతుల పోరాటం సంఘటిత పర్చే క్రమం లో ఉత్తర ప్రదేశ్ లక్నో వేదికగా అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావం జరిగింది అని అన్నారు, సాగు దారులకు భూములు పై హక్కు డిమాండ్ ను జాతీయ డిమాండ్ గా మార్చింది అని అన్నారు, ప్రపంచ ఖ్యాతిని పొందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, బెంగాల్ తెబాగ రైతాంగ పోరాటం, కేరళ ఉన్నప్ప వాయిలార్ రైతాంగ పోరాటం, మహారాష్ట్ర వర్లి ఆదివాసీ గిరిజన రైతాంగ పోరాటాల్లో అఖిల భారత కిసాన్ సభ భాగస్వామి అన్నారు, ప్రస్తుత దేశం లో కార్పొరేట్ వ్యవసాయం కు వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటం లో అఖిల భారత కిసాన్ సభ ముఖ్య భాగస్వామి అని ఆయన అన్నారు కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆముదాలనర్సిరెడ్డి ,కొంగరీ వెంకట్ మావో,కాశెట్టి అంజయ్య,బియ్య సిద్దులు,ముస్త్రాల ప్రభాకర్, బావాండ్ల పల్లి రమ, తిరుపతి, కిషన్,యాదగిరి,నాగరాజు, దనుంజయ పాల్గొన్నారు.

# మెదక్ గడ్డపై ఎగిరేది కమలం జెండానే

- భాజపా కాంగ్రెస్ మధ్యనే పోటి
- గుడిలో లింగాన్ని మింగిన బి ఆర్ ఎస్ నేతలు
- మూడు నెలల్లోనే సీఎం కాడి కిందేశాడు
- ఫోన్లు ట్యాప్ చేసే బీఆర్ఎస్‌కు ఓటు వేయొద్దు
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల డిపాజిట్లు గల్లంత్ కావాలి
- బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు

**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :**
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల డిపాజిట్లు గల్లంతు కావటం ఖాయమని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి కాడి కిందపడేశాడని విమర్శించారు. ఫోన్లుట్యాప్ చేసే బీఆర్ఎస్‌కు ఓట్లు




వేయవదంటూ బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని చిల్డ్రన్ పార్కులో ఏర్పాటు చేసిన బీజేపీ పార్లమెంట్ స్థాయి బూత్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొడంగల్‌లో కుట్రజరుగుతుందని సీఎం మాట్లాడిన విధానం చూస్తె కాంగ్రెస్ పని అయిపోయిందన్నారు.
ఏడాదిలో నాలుగు పార్టీలు మారిన వ్యక్తి అని కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును ఉద్దేశించి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పూర్తిగా మునిగిపోతుందని చెప్పారు. బీఆర్ఎస్‌కు అభ్యర్థులు దొరకక పోవటంతో అవినీతి పరుడైన వెంకట్రామిరెడ్డిని బరిలో దింపారన్నారు. డబ్బులతో ఓట్లు కొనేందుకు హరీశ్‌రావు ప్రయత్నిస్తున్నారని, అలాంటి వారిని ఉరికించి కొట్టాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. తనను గెలిపిస్తే రూ. 100 కోట్లతో పాఠశాలలు పెడతానంటున్న వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్సీగా అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించాడు. కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి మెదక్ ఎంపీ సీటును గెలిచి మోదిని బహుకరించాలని, మరోసారి ప్రధాన మంత్రిని అవుతున్నాడని, ఈ ప్రాంత అభివృద్ధి వేగంగా జరుగుతుందని రఘునందన్‌రావు పేర్కొన్నారు. అంతకు ముందు మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, గోల్‌మాల్ చేసిన రేవంత్‌రెడ్డి మాయమాటలు చెప్పిన సీఎం అయ్యాడన్నారు.
ఇచ్చిన హామీల్లో ఒక్క ఉచిత బస్సు తప్పా మిగతా హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేక పోయాడని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో 44 లక్షల మంది పింఛన్ దారులకు నెలకు రూ. 12 వేల కోట్లు అవుతుందని, అలాంటిది రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన మహిళల సంఖ్యా 1.50 కోట్లు ఉంటారని వారందరికి నెలకు రూ. 2,500 ఇవ్వాలంటే నెలకు రూ. 40 వేల కోట్లు అవుతుందన్నారు. అమలు సాధ్యం కాని హామీలతో రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారన్నారు.



అనంతరం సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ మాట్లాడుతూ, దేశంలో మోది గాలి వీస్తోందని, రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉంటుందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు గుడి, గుడిలోని లింగాన్ని సైతం మింగారన్నారు. గతంలో రఘునందర్‌రావు దుబ్బాక ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొంది అసెంబ్లీలో కేసీఆర్‌కు ముచ్చెమటలు పట్టించాడని, అలాంటి నేత పార్లమెంట్‌కు వెళితే తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, నేతలు పంజా విజయ్‌కుమార్, తాళ్లపల్లి రాజశేఖర్, కరణం పరిణిత తదితరులు ఉన్నారు.

## అల్లా దయతో కాంగ్రెస్ పార్టీ మరో 10 ఏళ్లు కొనసాగాలి

**సిద్ధిపేట టౌన్ ప్రజాజ్యోతి :**
సిద్ధిపేటలో గురువారం రంజాన్ పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణతో కలిసి సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ఆత్తు ఇమామ్, కౌన్సిలర్ రియాజుద్దిన్, మైనార్టీ నాయకులు కలేమొద్దిన్, శాబొద్దిన్, గాయాజుద్దీన్, రాశద్, మాజార్ మాలిక్ నివాసానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సిద్దిపేట నియోజవర్గం నుంచి నాయకులు కార్యకర్తలు గట్టిగా పని చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా సిద్దిపేటలో ఎగురవేసేలా పని చేద్దామని అన్నారు. సిద్దిపేటపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారని ఏ కార్యకర్త నాయకులు కూడా భయపడవద్దని అన్నారు. మతం పేరుతగిన బుద్ధి చెప్పాలని అన్నారు. మీ అందరి దీవెనలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని అన్నారు. దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మైనార్టీలకు మేలు జరుగుతుందని అన్నారు. అల్లా దయతో కేంద్రంలో అధికారంలోకి రావాలని రాష్ట్రంలో మరో 10 ఏళ్ల పాటు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉండేలా దీవెనలు అందించాలని అన్నారు. మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన కేసీఆర్ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ప్రజలు కూడా మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి దరిపల్లి చంద్రం చొప్పదండి చంద్రశేఖర్ దేవులపల్లి యాదగిరి మీసం నాగరాజ్ మీసం మహేందర్ గోపి అజ్మత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**పరిగి, ఏప్రిల్ 11 : (ప్రజా జ్యోతి)**
పరిగి పట్టణ కేంద్రంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బడుగు,




బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం కృషి చేసిన సామాజిక దార్మనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని, వారి 195వ జయంతిన వారి సేవలను కొనియాడారు. సమాజంలో అనగారిన వర్గాల అభ్యున్నతికి వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. కుల, లింగ వివక్షత లేకుండా అన్ని వర్గాలకు విద్య అందించాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగుతాయని భావించి మొదట తన భార్య సావిత్రిబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని, సమాజ పుననిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్ అర్చన రవికుమార్, యువ నాయకులు కృష్ణ, నితిన్, యాదయ్య, ప్రవీణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### మైల్వార్ అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు

## నందు 1,15,460/- రూపాయలు నగదు సీజ్




**బషీరాబాద్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి 50 వేల పైన నగదు తీసుకొని బైక్ ఫై వెళ్తున్న వ్యక్తి పట్టుబడడం జరిగింది ఇట్టి విషయాన్ని ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం,తెలంగాణ రాష్ట్ర సరిహద్దు నుండి కర్ణాటకకు నగదు 1,15,460/ రూపాయలు తీసుకువెళ్తుండగా చెక్ పోస్టులో విదులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ లోక్యనాయక్, కానిస్టేబుల్ రాందాస్‌లు, వాహనాలు తనిఖీ చేస్తుండగా కెఎ32 ఈ యు 3297 నెంబర్ గల ద్విచక్రవాహనంపై పటేల్ మనోజ్ కుమార్ షాదీపూర్ గ్రామం కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి, ఎన్నికల కోడ్ ఉల్లంఘించి యాభై వేల కన్నా ఎక్కువ నగదును తీసుకువెళ్తున్నందుకు గానూ బషీరాబాద్ ఎస్.ఐ రమేష్ కుమార్ కి తెళియజేయగా ఇద్దరు పంచులు సమక్షంలో పంచనామా నిర్వహించి సీజ్ చేశారు. తదుపరి చర్యల నిమిత్తం డిస్ట్రిక్ట్ గ్రీవియెన్స్ కమిటీకి (కలెక్టర్ కార్యాలయం, వికారాబాద్ జిల్లా) పంపించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## బషీరాబాద్ మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు



**బషీరాబాద్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో పలు గ్రామాలలోగురువారం రోజు రంజాన్ పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. మైల్వార్, ఎక్మాయి, మంతట్టి, జీవన్గి, కాశీంపూర్, నవల్గా, బషీరాబాద్ మండల కేంద్రంలో, వివిధ గ్రామాలలో ముస్లిం పెద్దలు యువకులు, కొత్త బట్టలు వేసుకుని ఈద్గా దగ్గరికి వెళ్ళి, నెల రోజులు ఉపవాసం చేసిన రంజాన్ పండుగ ప్రార్థనలు చేసి, ఒకరికి ఒకరు కలుసుకొని, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు, అదేవిధంగా బషీరాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రోహిత్ మహారాజ్, వారి ఇండ్ల దగ్గరికి వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు, సురుకుంబ త్రాగి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పవన్ ఠాకూర్, సాయిలు గౌడ్, సిద్ధార్థ,నరేష్ చౌహన్, రాజన్న,ధన్సింగ్, రాము, ఫయాజ్, మస్తాన్, రజాక్, మునీర్,ముస్లిం పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ

### - మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఎస్ నారాయణ రెడ్డి



**పెద్దేముల్ మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 11:..**మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ అనీ ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఎఫ్ ఎస్ సి ఎస్.డైరెక్టర్ ఎస్ నారాయణరెడ్డి గురువారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామం నారాయణరెడ్డి గృహంలో ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నారాయ-ణరెడ్డి మాట్లాడుతూ నెల రోజులు కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే ఈ రంజాన్ పండుగను ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండగ అనీ అన్నారు పవిత్ర రంజాన్ మాసం ప్రజలఅందరికి సుఖ సంతోషాలతో ఆనందో ఉత్సాహాలు నింపాలనీ ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మంబాపూర్ గ్రామ మైనార్టీ నాయకులు కచే గౌస్, వజీర్, మక్సుద్ , ఎండీ మెఫూస్, మోజోద్దీన్, ఫహీం, గౌస్, సజ్జత్, ఇబ్రహీం, సద్దాం, ఖలీల్, వహీద్, తదితరులు ఉన్నారు.

## ఈద్ మిలాప్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 11: (ప్రజా జ్యోతి)** పరిగి పట్టణంలో గురువారం రంజాన్ పండుగ ఈద్-ఉల్-ఫితర్ ను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం 9 గంటలకు పరిగి పట్టణంలోని ఈద్గాలో ప్రత్యేక నమాజ్ అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకొని ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ ప్రతి ఒక్కరికి ఆనందదాయకమైనదిగా అభివర్ణించారు. కులమతాల భేదాలు లేకుండా ప్రతి ఒక్కరు ఈ పండుగలో పాల్గొన్నారు. అనంతరం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కోఆప్షన్ మెంబర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మెహెముద్ అలి నివాసంలో ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, కొప్పుల అనిల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆంజనేయులు ఏఎంసీ మాజీ చైర్మన్ సురేందర్ బిఆర్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి, ఎదిరే కృష్ణ, రవికుమార్, మాణిక్యం, మీర్ యూసుఫ్అలి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో జింక మృతి



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్11( ప్రజా జ్యోతి):** కుక్కల దాడిలో జింక మృతి చెందిన సంఘటన అనంతగిరి అటవీ ప్రాంతంలో గురువారం సాయంత్రం జరిగింది. అనంతగిరి జింక సర్కిల్ సమీపంలో రోడ్డు దాటుతున్న జింకను అడవిలో తిరుగుతున్న కుక్కలు వెంబడించి దాడి చేశాయి. రోడ్డు దాటే క్రమంలో అటువైపు రోడ్డును తొలిచిన గుట్ట ప్రాంతం ఎత్తుగా ఉండడంతో జింక కుక్కలకు చిక్కడంతో దాడి చేసి చంపేశాయి. వేసవి కావడంతో దాహం తీర్చుకోవడం కోసం జింకలు అడవి అంచుకు రావడంతోనే కుక్కలు దాడి చేస్తున్నాయనే ఆరోపణలో వినిపిస్తున్నాయి. జింకలకు కావలసిన నీళ్ళు అందుబాటులో ఉంచుతున్నాము: అడవిలో సాసర్ ఫీట్లలో జింకలకు కావలసిన నీళ్లు అందుబాటులో ఉంచుతున్నామని ఫారెస్ట్ సెక్షన్ అధికారి అరుణ తెలిపారు. జింక మృతి చెందిన ప్రాంతంలో కావలసినన్ని నీళ్లు ఉన్నాయని ఆ ప్రాంతంలో జింకలు ఎక్కువగా ఉండడంతో కుక్కలు అక్కడే తిష్ట వేసి సమస్యగా మారాయని అన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కుక్కల బెడద తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కాగ్నా నది నీటిని వాడుకునేలా చర్యలు తీసుకోవాలి

### వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** వేసవిని దృష్టిలో పెట్టుకొని అత్యవసర సమయాల్లో ప్రజలకు త్రాగు నీటిని అందించేందుకు కాగ్నా నది నీటిని వాడుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. గురువారం తాండూర్ పరిసర ప్రాంతంలోని కగ్నా నది సమీపంలోని పంపు హౌస్ ను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా వెళ్లి పరిశీలించారు. వేసవిలో మిషన్ భగీరథ నీరు అనుకోని పరిస్థితుల్లో నిలిచిపోయినట్లయితే ప్రజలకు త్రాగునీరుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా కాగ్నా నీటిని వాడుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కాగ్నా నదిలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ తో పాటు మిషన్ భగీరథ తాండూర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, డిఈ శశాంక్ మిశ్రాలు ఉన్నారు.

## అందరికి ఆదర్శప్రాయుడు జ్యోతిరావు పూలే

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్య కోసం పాటుపడిన జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, మహిళలకు విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమించిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సామాజిక కార్యకర్త, మేధావి, కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, వారిలో ఆత్మ స్థైర్యం కల్పించి హక్కుల కోసం పోరాడి సాధికారతకు కృషి చేశారని అన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి భారత దేశంలో మహిళలకు విద్యను అందించేందుకు పాఠశాలలను ప్రారంభించి విద్యను సమాన హక్కుగా మహిళలకు అందించేందుకు కృషి చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, బిసిడిఓ ఉపేందర్, ఎఓ అమరేందర్ కృష్ణ, ఏబిసిడిఓ భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ఎస్పి కార్యాలయంలో

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి):** మహాత్మా జ్యోతిరావు పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పి కోటిరెడ్డి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలకు విద్యను అందించడంలో ఎంతో కృషి చేశారన్నారు. పూలే, ఆయన భార్య భారతదేశంలో మహిళల విద్యకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం, వారికి విద్యను అందించడం కొరకు పూలే అహర్నిశలు కష్టపడటం జరిగిందని గుర్తు చేశారు. నేటి యువతరం పూలే గురించి తెల్సుకొని ఆయన అడుగుజాడలలో ఎస్పి కోరారు. ఈ కార్యక్రమంలో ఎ ఆర్ డిఎస్పి వీరేష్, డిఎస్పి ఇన్స్పెక్టర్ రాజు, ఆర్ఐ దేవిడ్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

– మతసామరస్యానికి ప్రతీక రంజాన్

– కటోర ఉపవాస దీక్షలు.. అల్లా దీవెనలు – ఎంపీపీ బాలేశ్వర గుప్తా



**యాలాల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని యాలాల మండలంలో పలు గ్రామాలలో గురువారం వారి ఇంటికి నేరుగా వెళ్లి కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారన్నారు. ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారన్నారు. ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం, వాహనాలు సీజ్



**వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** మన్నెగూడ ప్రాంతంలో అక్రమంగా తరలిస్తున్న మద్యం, వాహనాలను సీజ్ చేసినట్లు వికారాబాద్ ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారిణి రాఘవీణ గురువారం తెలిపారు. బుధవారం రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో మన్నెగూడ వద్ద అక్రమంగా తరలిస్తున్న ఏడు కాటన్ల మద్యం, ద్విచక్ర వాహనంతో పాటు స్కార్పియో వాహనం, ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐతో పాటు డిటిఎఫ్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు ప్రేమ్ కుమార్ రెడ్డి, వీరాంజనేయులు, వాణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

### రంజాన్ పండుగ శుభాకాంక్షలు

# తెలియజేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



**కొడంగల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి న్యూస్** ముస్లిం సోదరులకు, రంజాన్ పండుగ (ఈదుల్ ఫితర్ ) శుభాకాంక్షలు తెలియజేసిన కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా , వారు మాట్లాడుతూ 30 రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు కొనసాగించి చివరి రోజున విరమించి , పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. లిమహ్మద్ ప్రవక్త బాటలో నడుస్తూ, సమాజంలో పేదల ఆకలి బాధలు తెలుసుకుని,దాన ధర్మాలు చేస్తూ, దయాగుణం సేవ, శాంతి తో ముందుకు వెళ్లడం గొప్ప విషయమని తెలుపుతూ కొడంగల్ మండల ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎస్ ఎస్ కే సలీం తన సోదరుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్ ఎస్ కే నయూమ్ తో కలిసి మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తాకు శాలువాతో సత్కరించి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొడంగల్‌లో ఉత్సాహంగా బండ లాగుడు పోటీలు



**కొడంగల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి న్యూస్** కొడంగల్ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని గురువారం కోడంగల్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఎడ్ల బండ లాగుడు పోటీలు నిర్వహించారు. మొత్తము 30 జతల ఎడ్లు పాల్గొన్నాయి.మొదటి బహుమతి కొడంగల్ దండ్ల బీములు కు 25 తులాల వెండి కడియాలు, రెండవ బహుమతి కొడంగల్ కు చెందిన బొంబాయి కొమురయ్యకు 15 తులాల వెండి కడియాలు, మూడవ బహుమతి 10 తులాల వెండి కడియాలు మద్దూరు వెంకటప్ప లకు చెందిన ఎడ్లు గెలుచుకున్నాయి, బహుమతులను ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, డిప్యూటీ డిఎంహెచ్వో రవీందర్ యాదవ్, కౌన్సిలర్ శంకర్ నాయక్, మురారి వశిష్ట, ఆలయ ధర్మకర్తలు శ్రీనివాస్ గుప్తాల , నందారం ప్రశాంత్ గుప్తా , పిఎసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా , చేతుల మీదుగా బహుమతులు అందించారు, ఎడ్ల పోటీలకు డిప్యూటీ డిఎంహెచ్ వో రవీందర్ యాదవ్ 25 తులాల వెండి కడియాలు, ఎంపీపీ ముద్దప్ప దేశ ముఖ్ 15 తులాల వెండి కడియలు, కౌన్సిలర్ శంకర్ నాయక్ 10 తులాల వెండి కడియాలు ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుక



**దోమ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుక కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు రామకృష్ణ ధనేశ్వర్ మాట్లాడుతూ విధ్య వలనే ప్రజల్లో చైతన్యం వస్తుందని జ్యోతిరావ్ పూలే ఆయన సతీమణి సావిత్రి భాయ్ పూలే ఎన్నో పాఠశాలలను స్థాపించి పేద ప్రజలకు విధ్యనందించారు.కావున వారిని స్ఫూర్తి గా తీసుకుని యువకులు ఆయన బాటలో నడవాలని సూచించారు.అదేవిధంగా అరుణోదయ యూత్ ప్రెసిడెంట్ గోపాల్ మాట్లాడుతూ జ్యోతిరావ్ పూలే ఒక గొప్ప సంఘసంస్కర్త,కుల వివక్ష నిర్మూలనకు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన మహానీయుడు జ్యోతిరావ్ పూలే ఆయన మార్గదర్శకంలో యువకులు సమాజంలో ముందుకెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కొత్తపేట ఆనంద్,రాఘవేందర్ రెడ్డి, రాఘవేందర్ ,కైసర్, నరేష్, మొగులయ్య, ఇస్తయ్య, విజయ్, మొగులాలీ, చెన్నయ్య, నాగేష్, జోగు నరేష్, బబ్బా, ముజీబ్, ఇసాక్, మగ్బూల్, లక్ష్మయ్య, రాజు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి సతీమణి



**కొడంగల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి న్యూస్** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీమణి గీతారెడ్డి కొడంగల్ శ్రీ మహా లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భగంగా స్వామి వారి రథోత్సవం లో పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు , వేదపండితులు వేద ఆశీర్వచనం అందజేసారు, అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసారు. కార్యక్రమంలో నందారం ప్రశాంత్ గుప్తా , మరియు ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు

స్త్రీ విద్య కోసం కృషి చేసిన జ్యోతిరావు పూలే

వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ శంకరప్ప



బషీరాబాద్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలో, మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ భవనం నందు గురువారం రోజు మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వేడుకలు జరుపుకోవడం జరుగుతుంది, ఈ సందర్భంలో బషీరాబాద్ మండల్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ శంకరప్ప మాట్లాడుతూ, మహాత్మజ్యోతి రావు పూలే 1927 ఏప్రిల్ 11న సతారా గ్రామంలో గోవిందరావు, చిన్న భాయి దంపతులకు జన్మించారు, ఆనాటి సమాజంలో స్త్రీలు వెనుకబడుతనానికి అణిచివేతకు విద్య జ్ఞానం లేకపోవడమే ప్రధాన కారణమని గ్రహించి, స్త్రీ విద్య, కోసం జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, ఎంతో కష్టపడి మొట్టమొదటిగా బాల బాలికలకు పాఠశాలను ప్రారంభించడం జరిగింది, స్త్రీలకు విద్య నేర్పిన ఘనత వారికే దక్కిందని పేర్కొన్నారు, ఆయన ఆశయాలను సాధించడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, నర్సింలు,నరేష్, యువకులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధారూర్‌లో ఘనంగా సంఘసంస్కర్త

# మహాత్మా జ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకలు



ధారూర్ ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి) పూలే అడుగుజాడల్లో నడవాలి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.మహిపాల్ కెవిపిఎస్ జిల్లా నాయకులు శ్రీనివాసరావు అన్నారు,మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామంలో కెవిపిస్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ... భారతదేశంలో బడుగు బలైన వర్గాలకు ఆశ జ్యోతిబాపూలే, సంఘసంస్కర్త అందరికీ సదువు నేర్పిన మహోపాధ్యాయులు వితంతు వివాహాలకు వ్యతిరేకంగా బాల్య వివాలకు వ్యతిరేకంగా సతి సాహా గమనానికి వ్యతిరేకంగా, అందరికి సమాన హక్కులు ఉండాలని మహిళలకు అన్ని రంగాల్లో వాటా ఉండాలని కోరుకున్న వ్యక్తి పులే భారత దేశంలో దాన్ని స్ఫూర్తి తీసుకొని అంబేద్కర్ రాజ్యాంగంలో ఈ అనేక విషయాలు పొందుపరిచారుని కానీ నేడు దేశంలో జరుగుతున్న పరిస్థితి దానికి భిన్నంగా ఉన్నది నేడు బిజెపి మతోన్మాదులు రాజ్యాంగాన్ని మార్చేందుకు అందరికి సమానహక్కులు తీసేసేందుకు చదువులో మార్పులు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.కావున ఈ మతోన్మాద శక్తులను అడ్డుకునేందుకు భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు మహనీయులు ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు మనమందరం పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు సిపిఎం నాయకులు ముత్యము, శ్రీనివాస్,జ్ఞానమ్మ,పెంటయ్య, అంతయ్య,సంగయ్య, చంద్రయ్య,అంతయ్య, నరసింహులు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా రంజాన్ వేడుకలు

– భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు

– రంజాన్ సందర్భంగా సామూహిక ప్రార్ధనలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



చేవెళ్ల ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి): పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని గురువారం చేవెళ్లలో ముస్లింలు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చేవెళ్లలో ఈద్గా వద్ద ముస్లింలు సామూహిక ప్రార్ధనలు చేసి చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరిని ఒకరు అలింగనం చేసుకొని ఈద్ ముభరక్ తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకులు సున్నపు వసంతం ఎంపీటీసీ గుండాల రాములు మాజీ చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా పండుగ జరుపుకోవాలన్నారు పండుగలతో స్నేహ సంబంధాలు మెరుగు పడతాయన్నారు. ప్రతి ఒక్కరిపై అల్లా ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొట్ట రామకృష్ణ, కొజ్జంకి వెంకటయ్య, హనీఫ్, బాబర్, రాఫిక్,నజీర్, మహమ్మద్, సత్తార్, ఇక్బాల్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చలివేంద్రం, అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ సర్పంచ్ తోట చంద్రయ్య



నందిగామ, ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి): నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో గురువారం మాజీ సర్పంచ్ తోట చంద్రయ్య చలివేంద్రం, అంబలి కేంద్రాన్ని తన సొంత ఖర్చులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండ కాలంలో ప్రజల దాహం తీర్చడానికి స్వచ్ఛదంగా చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని గ్రామస్థులు తెలిపారు. సంపాదనలో చేతనైనంత సహాయం ఇతరులకు చెయ్యడం ఒక్క గొప్ప విషయమని, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం చేసి ఆపదలో ఉన్నవారికి సహాయసాకారాలు చెయ్యడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నారాయణ, రఘునందన్, నవపేట శేఖర్, అల్వాల్ నారాయణ, తోట మహేందర్, కటిక నారంజీ, అంజయ్య, శ్రీను, కృష్ణయ్య, గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘ సంస్కర్తలకు గాంధీ సంస్థల ఘన నివాళి

– పాల్గొన్న గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) : మహాత్మ జ్యోతిరావు పూలే, కస్తూరిబాయి గాంధీల జయంతి వేడుకలను గాంధీ భవన్లోని గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి విచ్చేసి మహానేతలకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ సంస్థలు మహనీయుల జయంతి వర్ధంతులను ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఘనంగా నిర్వహించుకోవటమే కాకుండా ఆ మహనీయుల స్మృతులను గుర్తు చేసుకుంటూ నేటి తరానికి ఆదర్శ భావాలను అంకితం చేసేలా కృషి చేస్తూ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే నేడు మహాత్మ జ్యోతిరావు పూలే, కస్తూరిబాయి గాంధీల జయంతి వేడుకలను గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. వారి సేవలను కొని ఆడుతూ సాంఘిక దురాచారాలను రూపు మాపడంలో వారి కృషి వెలకట్టలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యనిర్వాహకులు కే.సుభాష్ చంద్ర, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సీఈవో చైతన్య రెడ్డి, రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ టి.సురేందర్, కార్యనిర్వాహకులు వై.శివారెడ్డి, కే.రఘురాం, పి.సాయి పాల్గొన్నారు.

# చేవెళ్లలో బీజేపీ జెండా ఎగరవేస్తం: కొండా



శేరిలింగంపల్లి,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): చేవెళ్లలో బిజెపి జెండాను ఎగరవేస్తానన్నారు ఆ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి.ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఆయన చేవెళ్ల నియోజకవర్గం లో పర్యటించారు.చేవెళ్ల మండలంలోని పామెన, కందవాడ, పల్గుట్ట,మొయినాబాద్ మండలంలోని నక్కలపల్లి, కేతిరెడ్డిపల్లి,వెంకటాపూర్ గ్రామాల్లో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.తాను ఎంపీగా గెలిచిన వెంటనే ప్రజలందరి సమస్యను పరిష్కరిస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి భరోసా ఇచ్చారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆరు గ్యారంటీలకు పేరు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం, సంక్షేమ పథకాలు కాళేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి కెసిఆర్ తెలంగాణ ప్రజలను నిలువు నా మోసం చేశారని విమర్శించారు.సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోడీ విజయం ఖాయమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.నరేంద్ర మోడీ కి దేశంలో రాజకీయంగా ఎదురులేదని ఆయన మూడోసారి ప్రధాని కావడం ఖాయమన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో చేవెళ్ల బిజెపి కన్వీనర్ కేవస్ రత్నం, చేవెళ్ల మొయినాబాద్ మండలాల పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు,అనుచరులు పాల్గొన్నారు.రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు బిజెపి చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి.ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలో పర్యటించిన ఆయన స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మోడీ పాలనలో ప్రజలంతా మతసామరస్యంతో కలిసిమెలిసి జీవించారని ఆయన కొనియాడారు. రంజాన్ పర్వదినం ముస్లిం సోదరుల జీవితాల్లో సుఖ సంతోషాలను తీసుకురావాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు.

# మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

- నల్లవెల్లి వేడుకల్లో మాజీ ఎంపీటీసీ గులాం సంధాని
- కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు గులాం అక్బర్
- వేడుకల్లో పాల్గొన్న సీఐ శంకర్ కుమార్



**యాచారం, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆధ్యాత్మిక భక్తి భావం వెల్లివిరియగా ముస్లిం సోదరులంతా భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు జరుపుకోగా పరస్పరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని ఆనందోత్సాహాల నడుమ ముస్లిం సోదరులు మసీదుల్లో ఈద్గాల వద్ద చిన్నలు పెద్దలంతా సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లవెల్లి ఈద్గా వద్ద మాజీ ఎంపిటిసి గులాం సంధాని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గులాం అక్బర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో సీఐ శంకర్ కుమార్, ఎస్సై వెంకటనారాయణ ముఖ్య అతిదులుగా పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు నెలరోజులుగా చేసిన కఠోరమైన ఉపవాస దీక్షలతో ప్రజలందరికీ మేలు జరగాలని ఆకాంక్షించారు. ఉపవాసం సందర్భంగా ముస్లిం సోదరులు రంజాన్ నెలలో అత్యధికంగా పేదవారికి దానధర్మాలు చేస్తారని దేవుడు తమకిచ్చిన జీవితంతో సుఖ సంతోషాలకు కృతజ్ఞతగా లేనివారికి దానధర్మాలు చేయడం ముస్లిం సోదరుల దాతృత్వానికి అద్దం పడుతుందన్నారు. రంజాన్ పండుగ వేడుకలతో ముస్లిం సోదరుల కుటుంబాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు. రంజాన్ వేడుకల్లో ఆయా గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు ఎండి సాబేర్, ఇబ్రహీం, ఎండి షమీంతోపాటు కాంగ్రెస్ నాయకులు వరికుప్పల సుధాకర్, తిరుమలేష్, మాజీ సర్పంచ్ కాలే సంతోష మల్లేష్, రాజేందర్ నాయక్, శివలింగంచారి తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి



**కొత్తూర్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే జయంతిని ఆశయ సాధనకు కృషి చేయాలని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. కొత్తూరు పురపాలక కేంద్రంలో స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, జె. శ్రీనివాస్ గౌడ్, బ్యాగరి యాదయ్య, సోమ్లు నాయక్, రవి నాయక్, శ్రవణ్ యాదవ్, ఆంజనేయులు గౌడ్, శివ చారి, జంగగళ్ళ శివ, జోగు బాలరాజు, రాఘవేందర్ యాదవ్, శివరాజ్, దేవేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):** త్యాగం ,దయ,సానుభూతి,క్రమశిక్షణ, దానాగుణాలను నేర్పే పవిత్ర రంజాన్ మాసం చివరి రోజు ఈద్ - ఉల్-ఫితర్ సందర్భంగా చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్ కి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహ్మద్ బేగ్ నివాసం కు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి తో కలిసి వెళ్లి పవిత్ర మాస రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేందర్ బల్లా,సందీప్ రెడ్డి, సలీం,తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు

# సేవ చేసుకుని, అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వండి

- డాక్టర్ జి రంజిత్ రెడ్డి
- ప్రతి కార్యకర్త సానికుడిలా పని చేసి చేవెళ్ల ఎంపి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి
- వి జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్.ఎం.టి కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేసిన హైదర్ నగర్/ఆల్విన్ కాలనీ/వివేకానంద నగర్/కూకట్పల్లి డివిజన్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజల పాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని,పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఎల్లప్పుడు తాము ఉంటామని,రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన నేపథ్యంలో శేరిలింగంపల్లి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకునే బాధ్యత తనదని,రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎం.పి అభ్యర్థి గెలుపుకు ప్రతి కార్యకర్త సానికుడిలా పని చేవెళ్ల పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండాను రెపరేపలాడిదమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.బి.సి చైర్మన్ జేరిపేటి జైపాల్, మాజీ కార్పొరేటర్లు భాను ప్రసాద్, జనకిరమరాజు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి, నాయకులు రఘునాథ్ యాదవ్, మైపాల్ యాదవ్, నల్ల సంజీవ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సత్యం గౌడ్, కృష్ణ ముదిరాజ్,వీరేందర్ గౌడ్,కావూరి ప్రసాద్,ప్రభాకర్ రెడ్డి,మనేపల్లి సాంబశివరావు,డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, సురేష్ నాయక్, నగేష్ నాయక్, బాప్పక నాగమణి యాదగిరి,విద్య కల్పన ఏకాంత్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజన్,సురేష్ రాథోడ్,డివిజన్ నాయఀకులు దినేష్, తిరుపతి,గోపాల్, ప్రభకర్ రాజు, వెంకట్ కుమార్, నాగుల మల్లేష్,పరుశురాం,దుర్గ రావు,సుధాకర, బొల్లంయకయ్య, రమేష్, రాఘవులు, దండే శ్రీనివాస్ రావు, సందీప్, పట్వారీ శశిధర్, బసంత్ రాజ్,వెంకన్న, నవీన్ రెడ్డి, కిషన్ రావు, శ్రీలక్ష్మి, సుజాత, మమత, మనెమ్మ, శ్రీదేవి, రమాదేవి, దుర్గారాణి, సూర్య ప్రకాష్ రావు , వల్లి రమణ, లక్ష్మీ దేవి, కృష్ణవేణి, విజయ రెడ్డి, అనురాధ, శిరీష, పద్మావతి, దుర్గ, దేవి, వేంకటేశ్వరి, శ్రీనివాస్ రెడ్డి,యెల్ల రెడ్డి,యాదగిరి,సునీల్ కుమార్, హరీష్, రాజు, సులోచన,లక్ష్మీ, ప్రభావతి, మేరీ,రెహ్మాన్, శివ, రామారావు, రూబెన్, రాయుడు, సురేందర్, ప్రభాకర్, రాఘవులు, సంతోష్ రెడ్డి, కుమార్, రూపేష్, రవి, వెంకటేష్, రాం రెడ్డి శశి, నాగిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీ నారాయణ, హనుమత్ చారి, హరనాథ్ గౌడ్, మహిళలు, యువకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# సమాజ మార్పు కోసం పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

- సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ
- చింతపట్లలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**యాచారం, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** బడుగు బలహీన వర్గాల వారికోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలేను నేటి య-ువత ఆదర్శంగా తీసుకోవాలని సమాజ మార్పు కోసం ముందుకు సాగాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చింతపట్లలో గురువారం ఆ గ్రామ సీపీఎం శాఖ ఆధ్వర్యంలో నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాన్ వెస్లీ మాట్లాడుతూ సామాన్యుడిగా మొదలై.. సామాజిక ఉద్యమ కెరటంలా పూలే జీవితం అందరికీ ఆదర్శం అన్నారు. జ్యోతిరావు పూలే మొదట తన భార్యకు చదువు నేర్పించి అనంతరం బడుగు బలహీన వర్గాల వారికి విద్యాసంస్థలు నిర్మించి అందరూ నాణ్యమైన విద్యను నేర్చే లక్ష్యంగా పని చేశారన్నారు. దళితులపై దాడులు నియంత్రించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించాలని అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహా మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, చందు నాయక్, మండల కమిటీ సభ్యులు పి వెంకటయ్య, శాఖ కార్యదర్శి ఎం రమేష్, పార్టీ సభ్యుడు అర్చన నరసింహా, సిహెచ్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

**చేవెళ్ల ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలో మహాత్మా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏప్రిల్ మాసం అంటే మహనీయులను స్మరించుకునే మాసం అన్నారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతి రావ్ పూలే. సమాజానికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో విద్యతో వెలుగులు నింపిన మహనీయులు పూలే. మహిళలకు విద్యను అందించి సమాజంలో అసమానతలను తొలగించిన మహాత్ములు. విశ్వ జ్ఞాని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మా పూలే సమకాలీకులు కాకపోయినా బాబాసాహెబ్ మహాత్మ జ్యోతిరావు పూలే నే తన గురువుగా ప్రకటించుకోవడం చరిత్రాత్మకం అన్నారు. ఈ కార్యాక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మచనపల్లి రామస్వామి, రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ మాచన పల్లి రామచేందర్, యాదగిరి, దానియెల్, నవీన్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ చట్టం ప్రకారం కూలీలకు పనులు కల్పించాలి

– తెలంగాణ వ్యకాసంజిల్లా అధ్యక్షులు అంజయ్య

– కూలీ డబ్బులు చెల్లించకపోవడంతో అవసరాలు తీరని పరిస్థితి



**యాచారం, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ చట్టం ప్రకారం కూలీలకు పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య అన్నారు. మండల పరిధిలోని సింగారంలో ఉపాధి కూలీలు నిర్వహిస్తున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంజయ్య మాట్లాడుతూ క్రమం తప్పకుండా కూలీలకు ప్రతివారం డబ్బులు చెల్లించాలన్న చట్టం ఉన్న నెలలు గడిచిన బిజెపి ప్రభుత్వం డబ్బులు విడుదల చేయకపోవడంతో కూలీల అవసరాలు తీరని పరిస్థితి నెలకొందన్నారు. కూలి డబ్బులు వేయని బిజెపి ప్రభుత్వానికి ఏ శిక్ష విధించాలో స్పష్టం చేయాలన్నారు. కూలీలను ఏదో ఉద్ధరిస్తామని 2 పూటల ఫోటోలు తీయడం ఎర్రటి ఎండలో కొలతలు ఎక్కువ పెట్టడంతో పొమ్మనలేక పొగ పెట్టినట్లు బీజేపీ కేంద్ర ప్రభుత్వం వ్యవహారం ఉందన్నారు. పేస్లిపప్పులు, మెడికల్ కిట్టు అందుబాటులో లేవని పైపెచ్చు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కొరవడ్డాయని అన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం కొలతలతో నిమిత్తం లేకుండా రోజు కూలి రూ. 600 ఇవ్వాలని, ఏడాదిలో 200 రోజులు పని కల్పన, ఉదయం పూట మాత్రమే కూలీలకు పని కల్పించాలని పెండింగ్ డబ్బులు విడుదలతో పాటు కూలీల అన్ని సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలోని ముస్లిం సోదరి సోదరిమనులకు రామదన్ కరీం ముబారక్

– తెలిపిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తారానగర్, చందానగర్ హాఫీజ్పేట పలు చోట్ల ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిధులుగా వారి స్వగృహలకు వెళ్లి "రంజాన్ ఈద్ ముబారక్" శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ తో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధులుగా విచ్చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు,అనంతరం నయీమ్ స్వగృహంలో ఏర్పాటుచేసిన విందులో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...పవిత్ర రంజాన్ పర్వదినాన్ని శాంతి, పరస్పర సహకారం, ఐక్యమత్యంతో జరుపుకోవాలని అన్నారు. ఆ అల్లా అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్,డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్,త్రినాథ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఆరుట్లలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులను ఆ నాయకులు ఆలింగనంతో రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్ మాట్లాడుతూ అల్లా దయతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం భాయి భాయి అంటూ జరుపుకునే పండుగ రంజాన్ అని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పంబాల బుగ్గ రాములు, మైనార్టీ నాయకులు ఎండి ఇబ్రహీం, చిందం భాష , ఎండి రవుపు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ ఈద్ వేడుకల్లో పాల్గొన్న సీఎల్ శ్రీనివాస్ యాదవ్



**(ప్రజా జ్యోతి ఏప్రిల్11 తలకొండపల్లి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ఈద్ దర్గా వద్ద రంజాన్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్లి హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ముస్లిం సోదరులతో హాలింగణం చేసుకొని రంజాన్ పర్వదిన సందర్భంగా ప్రతి ఒక్కరు సేవా భావంతో మెలగాలని ఆయన కోరారు.ఈ రంజాన్ పురస్కరించుకొని అ హాల్లా ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలని ఈద్గాలో ప్రత్యేక నమాజ్ పార్థనలు చేసారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ముజీబుర్ రహ్మాన్,మాజీ ఉప్ప సర్పంచ్ అజీజ్, ముస్లిం మత పెద్దలు ఇమామ్ అబ్దుల్ కరీం, మహమ్మద్ ఇంతియాజ్, ముస్లిం పెద్దలు, అబ్దుల్ ఖయ్యూం, గులాం హుస్సేన్, మహమూద్, సందాని, గౌస్, మన్నన్, సలీం, సయ్యద్, దస్తగీర్, షఫీ, నయుం,కరీమ్,అహమద్, ఆరిఫ్, అలీమ్, హయుం, హాజమైనదిన్, సుల్తాన్, షకీల్, రఫీక్, అబ్బాస్, జాఫర్,ఖదీర్,అఖిల్ ,రఫీ తదితరులు పాల్గొన్నారు.

# కందవాడలో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కొండ

– గ్రామంలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన

ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం



**చేవెళ్ల ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** పవిత్ర రంజాన్ మాస పర్వదినాన కందవాడ గ్రామంలో ముస్లిం సోదరులతో కలిసి బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రత్నం ఈద్గాల వద్ద సామూహిక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామంలో ముస్లిం సోదరులకు అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రంజాన్ పర్వదినం ముస్లిం సోదరులకు అత్యంత ప్రీతికరమైందని అన్నారు.భక్తి భావంతో కుల మతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలని అన్నారు. ముస్లిం సోదరులు 45 రోజులు నిష్టతో ఉపవాసం ఉండి అల్లానే ప్రార్థిస్తూ రంజాన్ వేడుకలను జరుపుకుంటారని అన్నారు. పరమత సహనం పాటించి అందరితో సోదరభావంగా మెలగాలని సూచించారు. ఆత్మ సంతృప్తితో అల్లాను ప్రార్థిస్తే కష్టాలు తొలగి శుభం చేకూరుతుందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ప్రాంత ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, బిజెపి మండల అధ్యక్షులు పాండురంగ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గౌండ్ల కృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, భూత్ అధ్యక్షులు శేరి బాల్ రెడ్డి, గిరిగల్ల వెంకటేష్, శంకర్ సింగ్, మాల నరేష్ కుమార్, మల్గారి భుజంగారెడ్డి, శేరి శ్రీనివాస్ రెడ్డి, గుర్రాల శ్రీపల్ రెడ్డి, కమ్మరి కృష్ణ చారి, మర్దన్ సుధాకర్ రెడ్డి,శేరి వెంకట్ రెడ్డి, చాకలి నవీన్, కేశపల్లి మహేందర్ రెడ్డి, వడ్ల శ్రీకాంత్ చారి, పాలమకుల మహేష్, నేరిగె మహేష్, గుర్రాల మహేశ్వర్ రెడ్డి, కావలి రాజు, ముస్లిం సోదరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి రావు పూలె జయంతి వేడుకలు



**(ప్రజా జ్యోతి ఏప్రిల్11/ తలకొండపల్లి)** బితలకొండపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలోలి మహాత్మా జ్యోతి రావు పూలె జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.పద్మ అనిల్ ముదిరాజ్లి మాట్లాడుతూ. మాత్మ గాంధీ జ్యోతిరావు పూలే గారు గొప్ప సంఘసంస్కర్త,, స్త్రీల హక్కులకై పోరాడినటువంటి వ్యక్తి మరియు సమాజంలో స్త్రీలు ముందడుగు వేయాలంటే విద్యనే ప్రధానమైనటువంటి ఆయుధమని వారి శ్రీమతి సావిత్రి బాయి పూలె చదువు నేర్పించి దేశం లోనే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలుని తీర్చి దిద్ది పాఠశాలలు ఏర్పాటు చేసి అనేక మంది పేద కుటుంబాల, అనగారిన వర్గాలవారికి చదుకు నేర్పి వారి జీవితంలో వెలుగు నింపిన దేవుడు అని కొనియాడారు. కార్యక్రమంలో ముదిరాజ్ ల్, సంఘం కల్వకుర్తి తాలూకా ప్రధాన కార్యదర్శి పద్మ అనిల్ ,సొసైటీ ఉప అధ్యక్షులు నూకం శ్రీరామ్,మాజీ మండల అధ్యక్షులు రొయ్యల యాదయ్య,ఉప్పానమోని తిరుపతయ్య,బొల్లా బాలయ్య ,శ్రీకాంత్ , వెంకటేష్, చెన్నకేశవ ముదిరాజ్, గణేష్ ,నవీన్, నర్సింహా, శివ ముదిరాజ్ గ్రామ పెద్దలు,మోహన్ రెడ్డి ,జాగత్తయ్య , మల్లేష్ ,చెన్నయ్య , జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ మహాసభను జయప్రదం చేయండి

– చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

– చేవెళ్లలో కెసిఆర్ సభ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో బిఆర్ఎస్ పార్టీ జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ కేంద్రం ఫరా ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏప్రిల్ 13 న జరగనున్న బహిరంగ సభకు బిఆర్ఎస్ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలోస్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సభా పనులు ప్రారంభించగ భూమి పూజ చేశారు.అనంతరం ఎమ్మెల్యే యాదయ్య కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న సభ పనుల వారు పరిశీలించారు. సభను విజయవంతం చేసేందుకు స్థానిక నేతలతో కలిసి చర్చించారు. ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ రావు ముదిరాజ్ బారాస నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. సభకు భారీగా కార్యకర్తలు నాయకులు ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపీపీ జడ్పిటిసి మంగలి బాల్ రాజ్, మొయినాబాద్ జడ్పిటిసి కాలే శ్రీకాంత్, అమృత్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ నర్సిములు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిహెచ్ వెంకటేష్ మండల మైనారిటీ నాయకులు అబ్దుల్ గని తదితరులు పాల్గొన్నారు.

# బావిలో పడి వృద్ధురాలి మృతి



**(ప్రజా జ్యోతి ఏప్రిల్ 11తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధి చీపునుంతల గ్రామానికి చెందిన మల్తాకర్ నర్సమ్మ గత కొన్ని రోజుల నుంచి పెద్ద కుమార్తె అమృత తో చిన్న చిన్న విషయాలకు నేను చనిపోతా అంటూ రోజు బెదిరించేది.నర్సమ్మ భర్త ఆరు సంవత్సరాల క్రితం చనిపోయాడు.రెండు రోజుల క్రితం చనిపోతా అంటూ బెదిరించి ఇంట్లో నుంచి వెళ్లిపోయి సాయంత్రం తిరిగి వచ్చింది.బుధవారం ఉదయం ఇంట్లో నుంచి బయలుదేరి వెళ్లిపోయింది సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాలేదు అంతట వాళ్లు చుట్టుపక్కల మొత్తం వెతకారు ఎక్కడ కూడా దొరకలేదు.చీపినుంతల గ్రామం నుంచి సాలార్పూర్ వెళ్లే మట్టి దారి పక్కన బావి దగ్గర ఆమె చెప్పులు కనిపించాయి అనుమానం వచ్చి బావిలో వెతికించగా బుధవారం ఉదయం 6 గంటల సమయంలో శవం దొరికింది అని పెద్ద కూతురు అమృత ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నాం అని తలకొండపల్లి ఎస్సై ఎ. శ్రీకాంత్ తెలిపారు.

# కుల మతాలకు అతీతంగా జరుపుకునే పర్వదినం రంజాన్

– భిన్నత్వ సమాహారంలో ప్రజల మధ్య ఏకత్వాన్ని పెంచేందుకు పండుగ వేడుకలు దోహదం

– టీపీసీసీ అధికార ప్రతినిధి డా సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** పవిత్ర రంజాన్ పర్వదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ లోని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండీ మొయిజ్, ఫిరోజ్ గూడా లోని షేక్ అబ్దుల్ రహీమ్ (ఇమ్ము), బాలాజీ నగర్ లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బషీర్ భాయ్, మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చున్ను పాషా, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయి-ఎనుద్దీన్, బాలాజీ నగర్ డివిజన్ లోని అల్లాఉద్దీన్, జహీర్ గార్ల నివాసాలలో వారిని, వారి కుటుంబ సభ్యులను పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ముస్లిం సోదరులు 30 రోజుల పాటు నిష్టమైన ఉపవాస దీక్షలు చేస్తూ ఎంతో పవిత్రంగా జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర మాసం అంత ఆరాధనలకు ధార్మిక చింతనలకు దైవభక్తికి క్రమశిక్షణకు మనిషి సత్ప్రవర్తన దిశలో సాగడానికి దోహద పడుతుందని అభిప్రాయపడ్డారు. అందుకు ఇఫ్తార్ విందులు మరింత ఆదర్శంగా నిలుస్తాయి అన్నారు. సోదర భావంతో కలిసిమెలిసి పండుగలను చేసుకోవాలని అన్నారు. తెలంగాణాలో పండుగ వేడుకలు ప్రజల మధ్య సఖ్యత, సోదర భావాన్ని పెంచే దిశగా దోహదం చేస్తున్నాయని, ప్రతీ పండుగ ఉత్సవాల్లో అన్ని వర్గాలు పాలుపంచుకుని సామరస్య వాతావరణాన్ని ద్విగుణీకృతం చేయాలనీ కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని మతాలను సమాన గౌరవం ఇవ్వడం ఆయా మతాలలో ప్రతీ పేద కుటుంబానికి ఆసరాగా నిలబడడం జరిగిందని అన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో వివరించారని, రాష్ట్రంలో ప్రజలను కులాల వారీగా మతాలవారీగా విడదేసేందుకు ఓట్ల పార్టీలు ముందుకు వచ్చాయని ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ గజానంద్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు

# సేవ చేసుకుని, అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వండి

– డాక్టర్జిరంజిత్ రెడ్డి

– ప్రతి కార్యకర్త సానికుడిలా పని చేసి చేవెళ్ల ఎంపి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి

– శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించాలని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ప్రజలను కోరారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్.ఎం.టి కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, కూకట్ పల్లి డివిజన్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల పాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని, పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఎల్లప్పుడు తాము ఉంటామని, రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన నేపథ్యంలో శేరిలింగంపల్లి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకునే బాధ్యత తనదని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎం.పి అభ్యర్థి గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి చేవెళ్ల పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండాను రెపరెపలాడిదమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.బి.సి చైర్మన్ జేరిపేటి జైపాల్, మాజీ కార్పొరేటర్లు భాను ప్రసాద్, జనకిరమరాజు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి, నాయకులు రఘునాథ్ యాదవ్, మైపాల్ యాదవ్, నల్ల సంజీవ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సత్యం గౌడ్, కృష్ణ ముదిరాజ్, వీరేందర్ గౌడ్, కావూరి ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, మనేపల్లి సాంబశివరావు, డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, సురేష్ నాయక్, నగేష్ నాయక్, బాష్పక నాగమణి, యాదగిరి, విద్య కల్పన, ఏకాంత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజన్, సురేష్ రాథోడ్, డివిజన్ నాయకులు దినేష్, తిరుపతి, గోపాల్, ప్రభకర్, రాజు, వెంకట్ కుమార్, నాగుల మల్లేష్, పరుశురాం, దుర్గ రావు, సుధాకర, బొల్లం యకయ్య, రమేష్, రాఘవులు, దండే శ్రీనివాస్ రావు, సందీప్, పట్వారీ శశిధర్, బసంత్ రాజ్, వెంకన్న, నవీన్ రెడ్డి, కిషన్ రావు, శ్రీలక్ష్మి, సుజాత, మమత, మనెమ్మ, శ్రీదేవి, రమాదేవి, దుర్గారాణి, సూర్య ప్రకాష్ రావు, వల్లి రమణ, లక్ష్మీ దేవి, కృష్ణవేణి, విజయ రెడ్డి, అనురాధ, శిరీష, పద్మావతి, దుర్గ, దేవి, వేంకటేశ్వరి, శ్రీనివాస్ రెడ్డి, యెల్ల రెడ్డి, యాదగిరి, సునీల్ కుమార్, హరీష్, రాజు, సులోచన, లక్ష్మీ, ప్రభావతి, మేరీ, రెహ్మాన్, శివ, రామారావు, రూబెన్, రాయుడు, ఎస్.ఎం.కుమార్, శ్రీనివాస్, రాజా, మాజర్, గోపాల్, ప్రభాకర్, అరవింద్, శ్రీహరి, శేఖర్, హరిబాబు, శ్రీనివాస్ రెడ్డి, కన్నా రావు, ఆంజనేయులు, ప్రభాలక్ష్మి, పోశాల రాజు, బండా శ్రీకాంత్ రెడ్డి, గోపాల రాజు, మోహన్ రావు, రాజు, కొఠారి వెంకటేష్, కొండల్ రావు, శ్రీకాంత్, వినయ్, గణేష్, హరిబాబు, అరవింద్, భాస్కర్, శ్రీధర్, ఎస్.వి.రావు, సుధాకర్ రెడ్డి, సందీప్ కుమార్, శ్రీనివాస్, తిరుపతి, గోపాల్, నవీన్ రెడ్డి, అనిల్ యాదవ్, పిఎస్వీ కిరణ్, చాణిక్య, సురేందర్, ప్రభాకర్, రాఘవులు, సంతోష్ రెడ్డి, కుమార్, రూపేష్, రవి, వెంకటేష్, రాం రెడ్డి, శశి, నాగిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీ నారాయణ, హనుమత్ చారి, హరనాథ్ గౌడ్, మహిళలు, యువకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు కాంగ్రెస్ నేతలు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** ముస్లిముల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మూసాపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చున్ను పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు విందు కు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, శేరి సతీష్ రెడ్డి, తూము వేణు, రఘు, శివ, సంజీవ రావు, కే.రమేష్ హాజరై ముస్లిం సోదర, సోదరిమనులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన ఏకైక వ్యక్తి జ్యోతి రావు పూలే

– కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్పల్లి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** మహాత్మ జ్యోతి రావు పూలె 197వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి పలువురు కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బాండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్ రెడ్డి, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలహీన వర్గాల దీనజన బాంధవుడు, సమసమాజ నిర్మాణ కృషీవలుడు, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి ప్రధాత ఈ దేశంలో మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామజిక తత్వవేత్త జ్యోతి రావు పూలె అని అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తన జీవితాంతం అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం పరితపించిన పూలె ప్రజల గుండెల్లో ఎల్లప్పుడు నిలిచి ఉంటారని, సామజిక అసమానతల మీద పోరాడి వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం మహాత్మ జ్యోతిరావు పూలె ఎంతగానో కృషి చేసారని అన్నారు. పూలే వంటి మహనీయుల ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### షాబాద్ మండలంలోని పలు రంజాన్ వేడుకలలో

## పాల్గొన్న చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్

**షాబాద్ ప్రజా జ్యోతి(11.04.2024)** షాబాద్ మండలం లోని పలు రంజాన్ వేడుకలలో పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ...మరియు ఆయనతో పాటు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...



## మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయం



**(ప్రజా జ్యోతి ఏప్రిల్11/ తలకొండపల్లి)** మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని జడ్పీటీసీ దశరథ నాయక్,డిసిసిబి డైరెక్టర్,పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్త అన్నారు.గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను కడ్తాల్ మండల పరిధిలోని సరికొండ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి దశరథ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ హాజరై,జ్యోతిరావు పూలే సంఘం నాయకుల మేరకు విగ్రహ ఏర్పాటుకు జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ తరపున దశరథ నాయక్ రూ 10,000వేలు,గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున గంప వెంకటేష్ రూ 5000 వేలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీల విద్యకు కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం చేసి,జనాభా ప్రతిపత్తిన ఉద్యోగాలు ఇవ్వాలని బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ భరతమ్మ నరసింహ,మాజీ ఉపసర్పంచ్ నరేష్, నాయకులు గోపాల్, సాబీర్, జంగయ్య,జ్యోతిరావు పూలే సంఘం అధ్యక్షులు యాదయ్య,రాములు,దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



**మహబూబ్ నగర్ ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మహాత్మ జ్యోతిబాపూలే 198 వ జయంతి సందర్భంగా గురువారం మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జిల్లా బి సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవిన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది హాజరై మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 198వ, జయంతి వేడుకలు



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 11:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి,స్త్రీ విద్య కోసం పాటుపడిన జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐ.డి.ఓ.సి ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే 198వ, జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్,ముసిని వెంకటేశ్వర్లుతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలకు విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమించిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.సామాజిక కార్యకర్త, మేధావి,కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం,వారిలో ఆత్మ స్థైర్యం కల్పించి హక్కుల కోసం పోరాడి సాధికారతకు కృషి చేశారని అన్నారు.తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి భారత దేశంలో మహిళలకు విద్యను అందించేందుకు పాఠశాలలను ప్రారంభించి, విద్యను సమాన హక్కుగా మహిళలకు అందించేందుకు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎ.ఓ వీరబద్రప్ప,బి.సి సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారిణి శ్వేత ప్రియదర్శిని,ఈ.డి ఎస్సి కార్పోరేషన్ రమేష్ బాబు, డి.వై.ఎస్.ఓ బి.ఎస్ ఆనంద్, కలెక్టరేట్,బి.సి వెల్ఫేర్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రధాత మహాత్మ జ్యోతిరావు పూలే: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఏప్రిల్ 11,(ప్రజాజ్యోతి):** మహాత్మ జోతిరావు పూలే స్ఫూర్తి ప్రధాత అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని గౌతంనగర్ డివిజన్ పరిధిలోని గౌతం నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమానికి ఆయన హాజరై మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. సంఘసంస్కర్త అయిన మహాత్మ జోతిరావు పూలే అంటరానితనం నిర్మూ లన కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మేకల సునీత రాముయాదవ్, బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**మౌలాలి, ఏప్రిల్ 11,(ప్రజాజ్యోతి):** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను గురువారం బీసీ కులాల ఐక్యవేదిక మల్కాజిగిరి నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ చౌరస్తాలోని పెద్దమ్మ గుడి వద్ద ఘనంగా నిర్వ హించారు.అనంతరం సంఘం కార్యాలయం నూతన భవనాన్ని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ అధ్యక్షులు కామల్ల ఐలన్న చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ... 150 సంవత్సరాల క్రితమే అంటరానితనానికి అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన ఉద్యమ కారుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అధ్యక్షుడు కామల్ల ఐలన్న మాట్లాడుతూ శూద్రులకు విద్యతోనే జ్ఞానవంతులం చేయవ చ్చునని బలంగా నమ్మిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలేన్నారు. సత్య శోధక సమాజాన్ని ఏర్పాటు చేసి కుల నిర్మూలనకు, అంటరానితనానికి, బాల్య వివా హాలకు, మహిళల పట్ల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి జ్యోతి రావు పూలే అని కొని యాడారు. మల్కాజిగిరి లోని బీసీ కులాలు 'పూలే' ని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, సింగం సత్తయ్య, పిట్టల శ్రీనివాస్,గున్నాల లక్ష్మణ్ గౌడ్, బీసీ కులాల ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి, కోశాధికారి అప్పల శ్రీని వాస్, ఉపాధ్యక్షులు బత్తి ని నరసింహ గౌడ్, ఒగ్గు చంద్రశేఖర్ కురుమ, రమేష్ గౌడ్,రమేష్ గౌడ్, కర్ణం గోపి, కార్యదర్శులు సర్వేష్ యాదవ్, పిట్టల భాస్కర్ నేత, నవీన్ గౌడ్, సంతోష్ ముదిరాజ్, మౌలాలి డివిజన్ అధ్యక్షులు గద్వాల్ వంశీ ముదిరాజ్, తోట నగేష్ పటేల్, నర్సింగరావు, రమణ, దశరథ నేత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు..

– ప్రశాంతంగా.. ఈద్ ఉల్ ఫితర్ ప్రార్థనలు

– మసీదులు, ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు



**మౌలాలి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి ) :** ఆకాశంలో చంద్ర వంక దర్శనం తో ముస్లింలు గురువారం పవిత్ర రంజాన్ పండుగ ను ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ పర్వదిన శోభతో మౌలాలి లోని పలు ప్రాంతాల్లో పండగ వాతావరణంతో కోలాహలంగా మారింది. ఉదయం నుంచే పలు మసీదులలో, ఈద్గా మైదానాల్లో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. 'ఈద్ ఉల్ ఫితర్' ప్రార్థనలు ప్రశాంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా మహ్మద్ ప్రవక్త సూచించిన బోధన లను మత పెద్దలు చదివి వినిపించారు. సాధుల్లా నగర్ ఈద్గాలో నిర్వహించిన ఈద్ ఉల్ ఫితర్' ప్రార్థనలలో అధిక సంఖ్య లో ముస్లింలు పాల్గొన్నా రు. ప్రార్థనలనంతరం పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కొందరు యువకులు రహదారు లపై తిరుగుతూ ఈద్ ముబారక్ తెలిపారు. సాధుల్లానగర్ ఈద్గాను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు. ప్రార్థనలనంతరం ఆయన ముస్లింలను కలిసి రంజాన్ ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లింలు, ఎమ్మెల్యే ను కలిసి పూలమాల, శాలువతో సన్మానించి, ఆయనకు 'షీర్ కుర్మా' తినిపించారు.ఆయన తో పాటు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



# మల్కాజిగిరిలో ఘనంగా రంజాన్ వేడుకలు



**మల్కాజిగిరి, ఏప్రిల్ 11,(ప్రజాజ్యోతి):** రంజాన్ వేడుకను గురువారం మల్కాజిగిరిలో ముస్లిం లు ఘనంగా జరుపు కున్నారు. ముస్లింలు మసీదులకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. చిన్నాపెద్ద పరస్పరం ఆలింగనం చేసుకుని పండగ శుభా కాంక్షలు తెలుపుకున్నా రు. మల్కాజిగిరి చౌరస్తా లోని మసీదులో ముస్లిం లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంత రం తమ బంధు మిత్రుల ను కలిసి పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ వేడుక సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు ఉపేందర్, నీలం సతీష్, బాబు పాటిల్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లా దీవెనలతో అందరూ సంతోషంగా ఉండాలి: పోతుల వినోద్ యాదవ్





**మౌలాలి, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి) :**అల్లా దీవెనలతో ముస్లింలు అందరూ సంతోషంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షు డు పోతుల వినోద్ యాద వ్ అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ముస్లింలను ఆయన కలుసుకుని ఈద్ ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలను ఆయన శాలువతో సన్మానించారు. అనంతరం వినోద్ యాద వ్ మాట్లాడుతూ..పవి త్ర రంజాన్ మాసంలో త్యా గం, దయ, సానుభూ తి, క్రమశిక్షణ, దానగుణాల తో ముస్లింలు ఎంతో క్రమ శిక్షణతో మెలుగుతుంటా రని తెలిపారు. అల్లా దీవె నలతో ప్రజలంతా కలిసి మెలిసి సుఖ సంతోషాల తో జీవించేలా ఆశీర్వాదా లు అందాలని ఆయన ఆకాంక్షించారు.

# వెల్లి విరిసిన మతసామరస్యత



**మౌలాలి,ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి):** రంజాన్ పండుగను మౌలాలి లో మత సామరస్యతకు ప్రతీకగా స్థానికులు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నా రు. ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ముస్లింలు ఈద్ ముబారక్ తెలి పారు. అలాగే పలువురు హిందువులు, క్రిస్టియన్ లు స్థానిక ముస్లింలను కలిసి రంజాన్ శు భాకాం క్షలు అందచేశారు. ఈ సందర్భంగా ముస్లింలు తమ బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు, తోటి ఉ ద్యోగులను తమ ఇళ్ళ కు విందుకు ఆహ్వానించా రు. అతిథులకు షీర్ కుర్మా, బిర్యానీ తదితర రుచికర వంటకాలను రుచి చూపించారు. ఈ కార్యక్రమంలో ముంతాజ్, సరోజని తదితరులు పాల్గొన్నారు

## సురక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఆరెంజ్ జ్యూస్ పంపిణీ



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలో రాయచూర్ రోడ్డు సమీపంలో ఉన్న ఈద్గా దగ్గర ప్రతి సంవత్సరం మాదిరిగా ఈసారి కూడా ముస్లిం సోదరులకు మంచినీరు జ్యూస్ పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో సురక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీరు,ఆరెంజ్ జ్యూస్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముస్లిం సోదరులకు మంచినీరు,ఆరెంజ్ జ్యూస్ పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు వచ్చిన ముస్లిం సోదరులకు తమ వంతుగా ఏదో చేయాలన్న ఉద్దేశంతో సురక్ష ఫౌండేషన్ వారు మంచినీరు, జ్యూస్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అని ఆయన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సురక్ష ఫౌండేషన్ ప్రతినిధులు రామకృష్ణారెడ్డి, మల్లీనాథ్, రవీందర్, వహీద్, లింగారెడ్డి, నరేందర్, రాజు, జమున రాజు, మోఈజ్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి: నర్వ ఎస్సై కుర్మయ్య



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై,భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ కురుమయ్య తెలిపారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని నర్వ మండలంలో సమస్యాత్మక గ్రామాలైన జంగంరెడ్డి పల్లి,ఉండేకోడ్ గ్రామాలలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం కేంద్రం సాయుధ పోలీసు బలగాలచే (ఐటిబిపి) ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై కుర్మయ్య మాట్లాడుతూ... పార్లమెంటు లోక్ సభ ఎన్నికలలో సమస్యాత్మక గ్రామాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో లోకల్ పోలీసులతోపాటు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు విధులు నిర్వర్తిస్తారని ఎస్సై గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు,నర్వ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ బ్రిడ్జి చెక్ పోస్ట్ వద్ద 98 వేలు సీజ్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని కృష్ణ బ్రిడ్జి చెక్ పోస్ట్ వద్ద పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పోలీసులు నిర్వహిస్తున్న వాహనా తనిఖీలలో రాయచూరు జిల్లా సింధనూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్ గౌడ అనే వ్యక్తి నిజాంబాద్ వెళ్తుండగా పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయడంతో ఆ వ్యక్తితో 98,000/- రూపాయలు పట్టుకొని సీజ్ చేసి గ్రివియస్ కమిటీకి పంపించడం జరిగింది అని ఏఎస్ఐ సురేంద్రబాబు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎవరైనా 50 వేల రూపాయల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్లరాదని ఒక వేల డబ్బులు తీసుకువెళ్తే వాటికి సంబంధించిన సరియైన పత్రాలు కలిగి ఉండాలని లేని యడల వాటిని సీజ్ చేసి గ్రివియస్ కమిటీకి పంపించడం జరుగుతుందని ఏఎస్ఐ సురేంద్రబాబు తెలిపారు.

## క్రీడాకారులకు జెర్సీలు అందజేసిన శంకరోళ్ల రవికుమార్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** క్రికెట్ క్రీడాకారులకు బిజెపి రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి,పార్లమెంట్ ఇన్చార్జ్ శంకరోళ్ల రవికుమార్ జెర్సీలను అందజేశారు. గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మాగనూరు మండల కేంద్రంలో వివేకానంద యూత్ యువకుల ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి "మాగనూరు ప్రీమియం లీగ్ 2" క్రికెట్ టోర్నమెంట్ ను బిజెపి రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి,పార్లమెంట్ ఇన్చార్జ్ శంకరోళ్ల రవికుమార్ ప్రారంభించి క్రీడాకారులకు జెర్సీలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శంకరోళ్ల రవికుమార్ మాట్లాడుతూ క్రికెట్ క్రీడాకారులు తాము ఎంచుకున్న క్రీడల్లో చక్కటి నైపుణ్యతను ప్రదర్శించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. క్రీడలలో ఏ ఆటల్లో అయినా నైపుణ్యతను ప్రదర్శించినట్లయితే ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడిని అధిగమించొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా కార్యదర్శి మంజునాథ్, యువనాయకులు దండు బీమ్ రాజ్, కృష్ణయ్య,సాగరం మధు,అభి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ శ్రీరామ్ ఫైనాన్స్ నందు ఉద్యోగ అవకాశాలు



**గజ్వేల్ ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ రామ్ ఫైనాన్స్ నందు యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు ఉ న్నాయి అని బ్రాంచి మేనేజర్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శు క్రవారం అనగా 12 - 04 - 2024 రోజున ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు శ్రీరామ్ ఫైనాన్స్ గజ్వేల్ బ్రాంచ్ లో ఇంటర్వ్యూస్ ఉ న్నాయని నిరుద్యోగులకు ఒక చక్కని అవకాశం అని గజ్వేల్ పరిసర ప్రాంత యువతి యువకులు శ్రీరామ్ ఫైనాన్స్ లో సంప్రదించాలని కోరారు ఆకర్షణీయమైన వేతనం ఉంటుందని అన్నారు. ఫోన్ నంబర్ 8688290801

# సిద్దిపేట అభివృద్ధిని ఓర్వలేని వారికి ఓట్లెలా వేయాలి

– కాంగ్రెస్ వొచ్చింది కరువొచ్చింది – మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు





**సిద్ధిపేట(చిన్నకోడూరు) ప్రజాజ్యోతి :**మెదక్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం పెద్ద కోడూరు గ్రామంలోని రేణుక మాత ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, ఎంపీ అభ్యర్థి వెంకట్రామారెడ్డి .ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చిందని విమర్శించారు. సాగునీటి కష్టాలు తొలగించింది కేసీఆర్ అన్నారు.వైఎస్ ఉన్నప్పుడు ఆరు గంటల కరెంటు ఇస్తే, 90 వేల కోట్లు ఖర్చు చేసి మాజీ సిఎం కెసిఆర్ 24 గంటల కరెంట్ ఇచ్చారు అని అన్నారు.అప్పుడు నిండా చూసిన జలాశయాలు, ఇప్పుడు ఎండిపోయి చూస్తున్నమన్నారు .ఏ ఒక్క హామిని కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదన్నారు. ఎంపి సీట్లు ఇస్తే హామీల గురించి నిలదీస్తామన్నారు.నిజమైన రైతు నేస్తం కేసీఆర్ అన్నారు.30 రోజులు కష్ట పడితే ఇద్దరం కలిసి ఇక్కడి ప్రాంత అభివృద్ధి చేస్తామన్నారు గులాబి జెండా కప్పుకున్న వాళ్ళే డిల్లీలో జై తెలంగాణ అంటారు.గులాం గిరీ చేసేవాళ్ళు మనకు ఎందుకు అని విమర్శించారు.ఎన్నికల వేల ప్రియాంకా గాంధీ తో నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించి, నిండు అసెంబ్లీలో చేతులు ఎత్తేసిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందన్నారు

**– పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపిస్తాను**

**– మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ రెడ్డి**

సమావేశంలో మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామారెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ గా పని చేశానో అక్కడి నుండే పార్లమెంట్ కు వెళ్ళే అవకాశం రావడం అదృష్టం అన్నారు.పార్లమెంట్ లో తెలంగాణ గళం వినిపిస్తాను అని అన్నారు.ఇక్కడి ప్రజల కష్టం తెలుసు, సుఖం తెలుసు. నా చివరి శ్వాస దాక ప్రజా సేవలో ఉంటానన్నారు. పేద పిల్లల కష్టం తీర్చేలా వంద కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేస్తానన్నారు.గెలిచిన 30 రోజుల్లో ట్రస్ట్ ఏర్పాటు చేస్తానన్నారు. నియోజకవర్గానికి ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తానన్నారు.భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జడ్పీ చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణశర్మ, ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి, వైస్ ఎంపీపీ పాపయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**జగదేవపూర్, ఏప్రిల్11(ప్రజాజ్యోతి):** పీసీసీ వార్ రూమ్ కో ఆర్డినేటర్ గా నియమితులైన కొత్త రాహుల్ రెడ్డిని తీగుల్ తాజా మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కప్పర భానుప్రకాశ్ రావు ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జగదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రవీందర్, మాజీ గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బునారి రాజు, జగదేవపూర్ మండల బిసి సెల్ నాయకులు దండు రవి, చెక్కల నరేష్, ఎస్సీ సెల్ నాయకులు పైసా స్వామి, కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్శరాములు, ఎన్ ఎస్ యూఐ నాయకులు బాను, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలి

– కనకయ్య గౌడ్



**మర్కూక్ ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో నిర్వహించే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలని మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండా కనకయ్య గౌడ్ అన్నారు గురువారం వారు మాట్లాడుతూ గజ్వేల్ శోభ గార్డెన్ లో శుక్రవారం గజ్వేల్ నియోజక వర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా, మంత్రి కొండ సురేఖ, మంత్రి దామోదర రాజనర్సింహ, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు, మైనం పల్లి హనుమంతరావు,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నేతలు పాల్గొంటారని ఉదయం 10-00 గంటలకు ప్రజ్ఞాపూర్ హరిత హెూటల్ నుంచి శోభ గార్డెన్ వరకి ర్యాలీ.నిర్వహించి శోభ గార్డెన్ లో సమావేశం ఉంటుందని, గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మహిళా కాంగ్రెస్, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### కిరాణ వర్తక సంఘం ఆధ్వర్యంలో

# కోటి తలంబ్రాల దీక్ష నిర్వహించిన రామకోటి సంస్థ



**రాయపోల్ ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి):** భద్రాచల దేవస్థాన పిలుపు మేరకు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం వారు కోటి తలంబ్రాల దీక్షను వాడ వాడలా ఓ యజ్ఞంలా నిర్వహిస్తున్నారు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గురువారం నాడు కిరాణ వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గోటి తలంబ్రాల కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గారు భక్తులకు గోటి తలంబ్రాల (వడ్లు) అందజేసి 3గంటల పాటు రామనామ స్మరణ చెపిస్తూ గోటితో ఓడ్లను ఒలిపించి తలంబ్రాలు తయారు చేయించారు. ఈ తలంబ్రాల్లే సీతారాముల కళ్యాణానికి ఉపయోగిస్తారన్నారు.గోటి తలంబ్రాల తయారుచేసి భక్తులు మాట్లాడుతూ ఇంతటి మహా భాగ్యం మాకు కలిగించి మమ్మల్ని కూడా భద్రాచల సీతారాముల కల్యాణంలో వాడే తలంబ్రాలు మాచే తయారు చేయించి భాగస్వాములను చేయించినందుకు రామకోటి రామరాజుకు కృతజ్ఞతలు6 తెలిపారు. ఈకార్యక్రమంలో కిరాణ వర్తక సంఘం అధ్యక్షులు సిద్ది భిక్షపతి, దూభకుంట మైత్రాములు, కాపర్తి వైకుంఠ, మర్యాల శ్రీనివాస్, దూబకుంట ప్రభాకర్ పాల్గొన్నారు.

# రాయపోల్ మండల కేంద్రంలో ఘనంగా రంజాన్ పండుగ సంబరాలు



**రాయపోల్ ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి )** రాయపోల్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామంలో ఈది ఉల్ ఫితర్ (రంజాన్) పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు చిన్నలు పెద్దలు అందరూ కలిసి అల్లా ప్రార్థనలు చేసి అలాయి బలాయి చేసుకుని షీర్ కుర్మా(పాయసం) ను తీసుకొని చాలా సంతోషంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సదర్ మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి యూసుఫ్ శంషుద్దీన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి సాజిద్ ఎండి ఇసాక్ ఎండి అక్బర్ ఎండి షాదుల్ ఉస్మాన్ మతిన్ లతీఫ్ అనీఫ్ హబీబ్ రంజాన్ పండుగ సందర్భంగా కులమతాలకు ఎలాంటి విభేదాలు లేకుండా హిందూ ముస్లిం భాయి భాయి అంటూ రాయపోల్ మండల కేంద్రంలో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు రంజాన్ పండుగ సందర్భంగా హిందూ ముస్లింలు అలై బలై తీసుకుని ఒకరిని ఒకరు పలకరించుకొని రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

### రంజాన్ పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన

# దౌల్తాబాద్ ఉమ్మడి మండల సీనియర్ నాయకులు చింతకింది మంజూరు



**రాయపోల్ ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి)** రంజాన్ పండగ ప్రేమ దయ,సౌభ్రాతృత్వం, లౌకికవాద గుణాలను పెంచుతూ మత సామరస్య పరిరక్షణకు ప్రతీకగ నిలుస్తుందని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, బీఆర్ఎస్ నాయకులు చింతకింది మంజూరు అన్నారు. గురువారం రంజాన్ పర్వదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ వారి నివాసంలో కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్పహామాసంలో కఠోరహాఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు.హా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో రంజాన్ ఒకటి అని కొనియాడారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు. ఈ పవిత్ర మాసం దీక్షలు , ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని పేపోనీతిపరుడుర్కొన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ రంజాన్ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని పేర్కొన్నారు.కుల మతాలకతీతంగా ఒకరి పండుగలను మరొకరు సోదర భావంతోహా కలిసిమెలిసిహా జరుపుకునే సంస్కృతి మన తెలంగాణ వారిదిన్నారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సఫలం కావాలని, అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సికిందర్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.